ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ మీస్తాయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

SATURDAY 10TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 281 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 10 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 281 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ప్రశాంతంగా ముగిసిన ఉత్తర ద్వార దర్శనం

తిరుమల,జనవరి9 వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించిన వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ చేసిన ఏర్పాట్లపై భక్తులు విశేష సంతృప్తి వ్యక్తం చేసినట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతం కావడంతో ఆయన టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరిలతో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శుక్రవారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు.స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులందరూ కూడా టీటీడీ కల్పించిన సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

# వివాదాలు కాదు.. పరిష్కారాలు ముఖ్యం

- ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టులకు అడ్డంపడకండి
- జలవివాదాలతో రాజకీయ ప్రయోజనం కోరుకోం
- మన సమస్యలను మనమే కలిసి పరిష్కరించుకుందాం
- ఏపి సిఎం చంద్రబాబుకు తెలంగాణ సిఎం రేవంత్ సూచన
- కృష్ణా జలాలపై ఏపీతో చర్చలకే ప్రాధాన్యం
- రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవం



హైదరాబాద్. :జనవరి 9 (అక్షరంన్యూస్)

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించు కోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. లో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా. మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదన్నారు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం అని అన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుందని

## గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ

- 2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- క్యూర్-ప్యూర్-రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్
- గ్లోబల్ ఫ్యూచర్ సిటిగా హైదరాబాద్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్. :జనవరి 9 : హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతోందంటే అది గత మూడు దశాబ్దాల

మిగతా 2వ పేజిలో..



## 28 నుంచి బడ్జెట్ సమావేశాలు..

### ఫిబ్రవరి 1న బడ్జెట్ సమర్పణ

న్యూఢిల్లీ: పార్లమెంటు బడ్జెట్ సమావేశాల తేదీలు ఫిక్స్ అయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన తేదీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము (ఐతీశీబజూఖ౹ఱ వీబతీబఎబ) ఆమోదం తెలిపారు. ఆ వివరాలను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు (ఖఱతీఖఱ =ఱయఱయబ) సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో శుక్రవారం నాడు తెలియజేశారు. ఆ ప్రకారం జనవరి 28 నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభమై ఏప్రిల్ 2వ తేదీ వరకూ జరుగుతాయి.బడ్జెట్ సమావేశాలను రెండు విడతలుగా నిర్వహించనున్నారు. మొదట విడత ఫిబ్రవరి 13 వరకూ జరుగుతుంది. అనంతరం పార్లమెంటు వాయిదా పడుతుంది. రెండో విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 9న ప్రారంభమైన ఏప్రిల్ 2 వరకూ జరుగుతాయి.

బడ్జెట్ సమావేశాల తొలిరోజైన జనవరి 28న ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం ఉంటుంది. 29న ఆర్థిక సర్వే ప్రవేశపెడతారు. ఫిబ్రవరి 2న కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్

మిగతా 2వ పేజిలో..

## శబరిమల బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం

### ఆలయ ప్రధాన పూజారి కందరారు రాజీవరు అరెస్ట్

హైదరాబాద్. :జనవరి 9(అక్షరంన్యూస్)

కేరళలోని శబరిమల ఆలయంలో బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆలయ ప్రధాన పూజారి కందరారు రాజీవరును సిట్ అధికారులు తాజాగా అరెస్టు చేశారు. పలు నివేదికల ప్రకారం.. బంగారు తాపడాల చోరీ కేసులో ఆయన పాత్ర కూడా ఉన్నట్లు విచారణలో తేలడంతో అరెస్టు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా పలువురు సిట్ అధికారులు మాట్లాడుతూ.. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో సిట్ అధికారుల బృందం ఆయన్ను అదుపులోకి తీసుకుందని వివరించారు. విచారణ అనంతరం శబరిమల ఆలయ ప్రధాన పూజారి కందరారు రాజీవరును అరెస్టు చేసినట్లు

మిగతా 2వ పేజిలో..

## ఇడి చర్యలపై మమతా నిరసన ప్రదర్శన

- రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం
- మమతా బెనర్జీ తీరుపై మండిపడ్డ బిజెపి
- విచారణకు అడ్డుపడడంపై సుప్రీంలో ఇడి పిటిషన్



కోల్‌కతా,:జనవరి 9 (అక్షరంన్యూస్) : ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ , దాని సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్‌పై ఈడీ దాడుల వ్యవహారం రచ్చకెక్కింది. దీనిపై శుక్రవారం నాడు కేంద్రం, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మధ్య ఘర్షణ మరింత తీవ్రమైంది. అవినీతిలో కూరుకుపోయారంటూ తనపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు, ఈడీ చర్యలపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. కోల్‌కతా రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మరోవైపు ఈడీ సైతం కోల్‌కతా హైకోర్టు విచారణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది.ప్యాక్‌పై ఈడీ దాడులకు సంబంధించి దాఖలైన పలు పిటిషన్లపై కోల్‌కతా హైకోర్టు జస్టిస్ సువ్ర ఘోష్ విచారణ చేపట్టినప్పటికీ భారీగా జనం హాజరుకావడంతో ఆయన కోర్టు రూమ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోయారు. గత వారంరోజులుగా కోర్టుకు

మిగతా 2వ పేజిలో..

## కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్. :జనవరి 9 (అక్షరంన్యూస్)

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులను దీవించినట్లే.. పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. పంచాయితీలు, పురపాలికలు బలపడాలంటే అధికార పార్టీ అభ్యర్థులు ఉండాలన్నారు. ఇల్లందు పట్టణంలో నూతన రహదారులు, కాలువల నిర్మాణాలకు శుక్రవారం మంత్రి పొంగులేటి శంకుస్థాపన

మిగతా 2వ పేజిలో..

## అదేపనిగా నెహ్రూపై విమర్శలు తగవు



- భారత ప్రజాస్వామ్య వ్యవస్థాపకుడు పండిట్
- జవహర్‌లాల్ నెహ్రూ పై శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు

తిరువనంతపురం, కాంగ్రెస్ విధానాలను విమర్శిస్తూ బీజేపీకి దగ్గరవుతు న్నారంటూ కొంతకాలంగా విమర్శలను ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ తాజాగా భారతదేశ తొలి ప్రధాని

మిగతా 2వ పేజిలో..

## సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలి



- ఇందిర పుణ్యమా అని రాజకీయాల్లోకి వచ్చా
- పండగల విశిష్టతను బాగా చాటాలి
- సంక్రాంతి అంటే నాకు ఎంతో ఇష్టం
- విశాఖ సంక్రాంతి సంబరాల్లో వెంకయ్యనాయుడు

మిగతా 2వ పేజిలో..

## గుజరాత్‌లో ఏకంగా 12 మార్లు కంపించిన భూమి

గాంధీనగర్, గుజరాత్‌లో ఏకంగా 12 మార్లు భూమి కంపించడం కలకలానికి దారి తీసింది. గంటల వ్యవధిలోనే పలుమార్లు భూమి కంపించడంతో ఏం జరుగు తోందో అర్థంకాక జనాలు ఇళ్లల్లోంచి బయటకు పరుగులు చేశారు. రాజ్‌కోట్ జిల్లాలో గురువారం రాత్రి నుంచి శుక్రవా రం మధ్యాహ్నం వరకూ పలుమార్లు భూమి కంపించింది. వీటి తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.6-3.8 మధ్య నమోదైంది. ఉప్లేటా, ధొరాజీ, జెత్‌పూర్ తాలూకాల్లో ఈ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. గురువారం రాత్రి 8.42 గంటల ప్రాంతంలో తొలిసారి భూమి కంపించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. భూకంప కేంద్రం

మిగతా 2వ పేజిలో..

## వివాదాలు కాదు.. పరిష్కారాలు ముఖ్యం

➤ మొదటి పేజీ తరువాయి

సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదం కోరుకోవడం లేదని.. పరిష్కారమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలు కాదని.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ఆలోచిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టీకరించారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

➤ మొదటి పేజీ తరువాయి

చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. పట్టణంలోని సింగరేణి

పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గంలోని నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో పర్యటించి, జీవో 76కు సంబంధించిన క్రమబద్ధీకరణ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం

➤ మొదటి పేజీ తరువాయి

తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఉన్నికృష్ణన్ పొట్టితో రాజీవరుకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు విచారణలో గుర్తించినట్లు అధికారులు తెలిపారు. నిజానికి శబరిమలకు ఉన్ని కృష్ణన్ పొట్టిని తీసుకువచ్చింది కూడా తంత్రి కందరారు రాజీవరేనని ఇతర నిందితులు తమ వాంగ్మూలంలో తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు. బంగారు తాపడాల చోరీ గురించి ఆయనకు ఫస్ట్ నుంచే సమాచారం ఉందని తెలిపారు. ఈ చోరీపై ఈడీ కేస్ను ÷ల్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. 2019లో కేరళలోని శబరిమల ఆలయం గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలపై బంగారు పూత పూసిన రాగి తాపడాలను మరమ్మతుల నిమిత్తం తొలగించారు. ఉన్ని కృష్ణన్ అనే దాత వాటిని సరిచేయించి కొత్త బంగారు పూత తాపడాలను అందిస్తానని తీసుకెళ్లారు. ఆ టైంలో ఈ పనిని పూర్తి చేయడానికి చెన్నైలోని ఓ కంపెనీకి ఇచ్చారు. ఆ రాగ తాపడాలను తొలగించే టైంలో రికార్డుల్లో వాటి బరువును 42.100 కిలోలుగా పేర్కొన్నారు. అయితే ఎలక్ట్రోప్లేట్రింగ్ పక్రియ పూర్తైన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత కనిపించకుండా పోయిందని ఆ కంపెనీ వెల్లడించింది. ఇందులో ఏదో తిరకాసు జరిగినట్లు అధికారులు గుర్తించి, విచారణ చేపట్టారు. ఈ కేసు విచారణలో ఉన్ని కృష్ణన్ సహా పలువురు ప్రధాన అధికారులు నిందితులుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

## పవర్ రీసెర్స్ అధికారి ఇంట్లో నోట్ల కట్టలు

### రూ.3.59 కోట్లకుపైగా నగదు పట్టివేత

బెంగళూరు,జనవరి9( కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ పవర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ జాయింట్ డైరెక్టర్ ఇంట్లో నోట్ల కట్టలు బయటపడ్డాయి. బెంగళూరులోని తన కార్యాలయంలో చెన్ను రాజారామ్ మోహన్రావు రూ. 9.5 లక్షల లంచం తీసుకుంటుండగా సీబీఐ అధికారులు శుక్రవారం అరెస్టు చేసారు. ఈ క్రమంలో జాయింట్ డైరెక్టర్ ఇంట్లో సోదాలు చేపట్టగా రూ. 3.59 కోట్లకుపైగా లెక్కల్లో లేని నగదు లభ్యమైనట్లు అధికారులు వెల్లడించారు. ఆ నగదులో విదేశీ కరెన్సీ కూడా ఉంది. ప్రస్తుతం ఆయన సన్నిహితులు, కుటుంబసభ్యుల ఇళ్లలో సోదాలు కొనసాగుతున్నాయి. ఓ ప్రైవేట్ కంపెనీ ఉత్పత్తి చేసిన విద్యుత్తు పరికరాలకు సంబంధించిన పరీక్షల నివేదికలను జారీ చేయడానికి రాజారామ్ లంచం డిమాండు చేయడంతో బాధితులు సీబీఐని ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఓ ప్రైవేట్ కంపెనీ డైరెక్టర్ అతుల్ ఖన్నానూ అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామన్నారు.

## రాజ్యసభలో జూన్‌లో ఐదు ఖాళీలు

### తెలంగాణలో ఇద్దరు, ఎపిలో ముగ్గరు రిటైర్

న్యూఢిల్లీ,జనవరి9 ఈ ఏడాది రిరైట్ అవుతున్న రాజ్యసభ సభ్యుల జాబితాను శుక్రవారం రాజ్యసభ సచివాలయం విడుదల చేసింది. తెలంగాణలో భారాస సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి, కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్మను సింఘ్వీ ఏప్రిల్ 9న రిటైర్ కానున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వైకాపా ఎంపీలు అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్, తెదేపా సభ్యుడు సానా సతీష్ల పదవీకాలం ఈ ఏడాది జూన్‌తో ముగుస్తుందని రాజ్యసభ సచివాలయం తెలిపింది. ఈమేరకు అన్ని రాష్ట్రాల సభ్యుల పదవీకాలం వివరాలను వెల్లడించింది.

## అద్దెబస్సుల సమ్మె పిలుపు విరమణ

### ఆర్టీసీ ఎండితో బస్సుల యజమాన్యాల చర్చలు

అమరావతి,జనవరి9 ఆర్టీసీలో అద్దె బస్సుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సంబంధిత యాజమాన్యం ఈనెల 12 నుంచి ఇచ్చిన సమ్మె పిలుపును అద్దె బస్సుల యజమానులు విరమించు కున్నారు. సదరు సంఘాల నేతలతో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు చర్చలు జరిపిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. తాము ప్రధానంగా ఎదుర్కొంటున్న 5 సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎండీ ద్వారకా తిరుమలరావు ముందుంచారు. బస్సుల్లో ఓవర్ లోడ్ వల్ల వచ్చే సమస్యలను పరిష్కరించడం,బస్సు ప్రమాదానికి గురైనపుడు ఇచ్చే ఇన్సూరెన్స్ సమస్యలకు పరిష్కారం చూపడం.కేఎంపీఎల్ ను 5.77 నుంచి 5.27కు తగ్గించడం, నిర్వహణా ఖర్చుల కోసం ఇచ్చే మొత్తాన్ని పెంచడం.అద్దె బస్సుల వాహన కార్మికులకు ఇచ్చే వేతనాలను పెంచడం వంటివి ఉన్నాయి. అయితే.. పై సమస్యలన్నింటినీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో ఎండీ తిరుమలరావు చర్చించారు.

## గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ

➤ మొదటి పేజీ తరువాయి

నిరంతర శ్రమ ఫలితమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఇటువంటి తయారీ యూనిట్లు రావడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం క్యూర్ , ప్యూర్ , రేర్ అనే మూడు విభాగాలుగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించినట్లు సీఎం తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఇప్పటికే తెలంగాణ పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం వాటా తెలంగాణదేనని, ఫార్మా రంగంలో ప్రపంచమే మన వైపు చూసేలా ఎదుగుతున్నామని గర్వంగా చెప్పారు. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. సుజెన్ మెడికేర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తోంది. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి దేశాలతో తెలంగాణ పోటీపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పెట్టుబడులకు అనుకూల మైన వాతావరణం మన రాష్ట్రంలో ఉంది. పెద్ద కంపెనీలకు సీఈవోలుగా ఉన్నది

మన దేశం వాళ్లే అని సీఎం అన్నారు. రాజకీయ వివాదాల కంటే సమస్యల పరిష్కారానికే తాము ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు సృష్టించవద్దని, అడ్డంకుల వల్ల కేంద్ర నిధులు రాక రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలన్నా, నీటి సమస్యలు తీరాలన్నా ఏపీతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల సహకారం అవసరమని, అందుకే తాము వివాదాల కంటే సామరస్యపూర్వక చర్చలకే మొగ్గు చూపుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల , రైతుల ప్రయోజనాల కోసమే తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌లోని 'ఫ్యూచర్ సిటీ'లో నివసిస్తున్నామని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జర్మనీ, జపాన్, సౌత్ కొరియా వంటి దేశాలతో పోటీ పడుతూ తెలంగాణను గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చడమే తమ సంకల్పమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## ఇడి చర్యలపై మమతా నిరసన ప్రదర్శన

➤ మొదటి పేజీ తరువాయి

సెలవులు ఉండగా.. ఈ అంశంపై వచ్చే బుధవారం నాడు తిరిగి విచారణ చేపట్టనున్నారు. కోల్‌కతా హైకోర్టులో కేసు విచారణ వాయిదా పడటంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్‌ను ఈడీ శుక్రవారం నాడు ఆశ్రయించింది. తక్షణ విచారణ కోసం ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరింది. కాగా, హైకోర్టులో శుక్రవారం విచారణ సందర్భంగా ఈడీ తమ వాదన వినిపిస్తూ, ఐప్యాక్ కార్యాలయం, జైన్ నివాసంలో తాము సోదాలు నిర్వహిస్తుండగా అధికారులతో అడ్డగించడం ద్వారా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది. దీనిపై జైన్, తృణమూల్ కాంగ్రెస్ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహానికి సంబంధించిన డాక్యుమెంట్లను సీజ్ చేయాలని ఈడీ ప్రయత్నించిందని ఆ పిటిషన్‌లో ఆరోపించారు. ఒకవైపు కోర్టు విచారణ జరుగుతుండగా మరోవైపు ఈడీ దాడులకు నిరసనగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ జాదవ్‌పూర్ నుంచి హజ్రా క్రాసింగ్ వరకూ 5 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున కార్యకర్తలు, పార్టీ నేతలు ఇందులో పాల్గొన్నారు. ఏం చేసైనా సరే పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో గెలవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని మమతా బెనర్జీ, తృణమూల్ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అయితే ఈ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. టీఎంసీ చీఫ్ అవినీతి ఊబిలో కూరుకుపోయారని, ఈడీ అధికారులను బెదిరిస్తున్నారని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. మమతా చర్యల వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని.. తనను, తమ పార్టీని చిక్కుల్లోకి నెట్టే కీలకమైన సమాచారాన్ని తొలగించేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు.

## అదేపనిగా నెహ్రూపై విమర్శలు తగవు

➤ మొదటి పేజీ తరువాయి

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నెహ్రూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థాపకుడని కొనియాడారు. అయితే నెహ్రూపై తన అభిమానం గుడ్డిది కాదని అన్నారు. నెహ్రూ పొరపాట్లు చేసి ఉండొచ్చని, అయితే దేశంలోని అన్ని సమస్యలకూ ఆయనే కారణమంటూ నిందించడం ఆమోదయోగ్యం కాదని అన్నారు. నెహ్రూ వారసత్వంపై బీజేపీ వ్యవహరిస్తున్న తీరుపై కేరళ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఇంటర్నేషన్ బుక్ ఫెస్టివల్‌లో లో శశిథరూర్ మాట్లాడారు.'నేను నెహ్రూ అభిమానిని. అయితే ఆయన నమ్మకాలు, విధానాలన్నింటికీ గుడ్డిగా తలాడించను. ఆయన ఆలోచనా దృక్పథం ప్రశంసనీయమైంది. ఆయన తీసుకున్న అనేక చర్యలు ప్రశంసలకు అర్హమైనవి. ముఖ్యంగా దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఆయన దృఢంగా నెలకొల్పారు. అలా అని వారు (మోదీ ప్రభుత్వం) ప్రజాస్వామి వ్యతిరేకులని కాదు. అయితే నిశ్చయంగా వారు నెహ్రూ వ్యతిరేకులు. సమస్య ఏదైనా నెహ్రూను వారు విమర్శలు చేస్తూనే ఉన్నారు' అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఇండియా-చైనా మధ్య 1962లో జరిగిన యుద్ధాన్ని ప్రస్తావిస్తూ, కొన్ని కేసుల్లో మోదీ ప్రభుత్వం విమర్శలకు ఆధారాలుండవచ్చని, ఆ యుద్ధంలో చైనాపై ఓటమికి నెహ్రూ తీసుకున్న నిర్ణయాలు కారణం కావచ్చని అన్నారు. అయితే సమస్య ఏదైనా ప్రతిదానికి వాళ్లు నెహ్రూను నిందించడం మాత్రం సరికాదని అన్నారు. రచయితగా తన జర్నీని ప్రస్తావిస్తూ, చిన్నప్పుడు ఆస్తమా కారణంగా తాను పుస్తకాలు చదవడాన్ని ఎక్కువగా ఇష్టపడేవాడినని, అప్పుడు టెలివిజన్ కానీ, మొబైల్ ఫోన్లు కానీ లేవని, పుస్తకాలే తన సహచరులని థరూర్ చెప్పారు. చాలా చిన్నప్పుడే తాను తొలి నవల రాశానని, అయితే సిరా ఒలికపోవడంతో ఆ పుస్తకాన్ని కోల్పోయానని తెలిపారు. శ్రీ నారాయణ్ గురు బయోగ్రఫీ తన 28వ పుస్తకమని చెప్పారు.

## 28 నుంచి బడ్జెట్ సమావేశాలు..

➤ మొదటి పేజీ తరువాయి

సమర్పిస్తారు. కాగా, బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న రీత్యా 13వ ప్రీ-బడ్జెట్ సంప్రదింపులను నిర్మలా సీతారామన్ నిర్వహించినట్టు ఆర్థిక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, సంబంధిత శాఖలకు చెందిన సీనియర్ అధికారులు, చీఫ్ ఎకనామిక్ అడ్వయిజర్ డాక్టర్ వి.అనంత నాగేశ్వరన్ హాజరయ్యారు. ఆర్థిక విధానాల పటిష్టత, సమ్మిళత అభివృద్ధి, మహిళా సాధికారత, హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్స్ తదతర అంశాలపై సమావేశంలో చర్చించినట్టు తెలుస్తోంది.

## స్లీపర్ బస్సు ప్రమాదాల నివారణకు చర్యలు

- గుర్తింపు పొందిన సంస్థలకే తయారీ పనులు
- గతేడాది ప్రమాదాలతో కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, స్లీపర్ బస్సు ప్రమాదాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్థానికంగా పనిచేసే మాన్యువల్ స్లీపర్ బస్సు బాడీ బిల్డర్లకు కాకుండా.. కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆటోమొబైల్ కంపెనీలు, తయారీ సంస్థలకే బస్సుల తయారీకి అనుమతి ఉంటుందని కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రకటన జారీ చేసింది. గత ఏడాది దేశంలోని పలు రాష్ట్రాల్లో ఘోర బస్సు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. ప్రైవేటు స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురవడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించారు. ఏపీ, రాజస్థాన్ సహా పలు రాష్టాల్ల్లో జరిగిన బస్సు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బస్సు ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నాయని నివేదికల్లో తేలిందన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరిగినట్లు బయటపడిందన్నారు. అంతే కాకుండా అగ్నిప్రమాదం జరిగిన సమయాల్లో మంటలను నియంత్రించేందుకు అవసరమైన పరికరాలు బస్సుల్లో లేకపోవడం కూడా ప్రమాదానికి కారణమైందని చెప్పారు. అలాగే బస్సుల్లో తరచూ తనిఖీలు చేపట్టకపోవడం కూడా మరో కారణమని నివేదికల్లో తేలిందని చెప్పారు. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు.

బస్సు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన సంస్థలు మాత్రమే బస్సులను తయారు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పుడు ఉన్న అన్ని స్లీపర్ బస్సుల్లో అగ్నిప్రమాద గుర్తింపు వ్యవస్థ, ప్రతి ఎమ్జర్గ÷న్సీ ఎగ్జిట్ వద్ద సుత్తి, అత్యవసర లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే బస్సులు, అలాగే ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశించారు. దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు చర్యలు చేపట్టినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కార్లలో ఉచిత స్పెక్ట్రమ్‌ను ఉపయోగించి వాహనం నుంచి వాహనానికి కమ్యూనికేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ÷ఎ2÷ఎ టెక్నాలజీ ద్వారా వాహనాలు తమ వేగం, స్థానం, దిశ వంటి కీలక సమాచారాన్ని సమీప వాహనాలతో పంచుకోగలవని ఆయన వివరించారు. టెక్నాలజీ వల్ల అకస్మాత్తుగా బ్రేక్ వేసినా.. రోడ్డుపై వాహనాలు ఆగి ఉన్నా.. మిగతా వాహనాలకు అలర్ట్ వెళ్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. తద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ వైర్‌లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థను అన్ని వాహనాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ఈ సాంకేతికత రోడ్డు భద్రతను మరింత మెరుగుపరుస్తుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాలి

విశాఖపట్నంభారతీయ సంస్కృతిని కాపాడుకోవాలని.. భారతీయ వంటలు అందరూ తినాలని దేశ ప్రజలకు మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. మన పండగల విశిష్టతను చాటాలన్నారు. సంక్రాంతి పండగ అంటే తనకు చాలా ఇష్టమన్నారు. విశాఖపట్నంపై తనకు ఎంతో ప్రేమ ఉందని చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో జరిగిన సంక్రాంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తాను ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థినని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు. తెలుగు రైతుల పండగ సంక్రాంతి.. తెలుగు వారి లోగిళ్లలో ఇది పెద్ద పండగని వెంకయ్యనాయుడు అభివర్ణించారు. ఫల సాయాన్ని అందించే వ్యవసాయాన్ని ఎప్పుడూ మర్చిపోకూడదని ప్రజలకు ఆయన హితవు పలికారు. అలాగే జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను, మాతృభాషను మర్చిపోకూడదని చెప్పారు. ప్రజలకు అర్థమయ్యే భాషలో పరిపాలన చేయాలంటూ ప్రభుత్వాలకు ఆయన సూచించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు నేర్పించాలంటూ ఈ సందర్భంగా తల్లిదండ్రులకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కీలక సూచన చేశారు.విద్యార్థి దశలో ఎన్నో పోరాటాలు చేశానని.. జైలుకు సైతం వెళ్లానని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఆమె కారణంగానే తాను రాజకీయాల్లోకి వచ్చానని వివరించారు. స్వతంత్ర భారతదేశంలో ఆత్మ నిర్భర భారత్ కోసం అందరూ కృషి చేయాలని వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. ప్రపంచంలో నాలుగో వంతు జీడీపీ భారతదేశానిదేనని పేర్కొన్నారు. పశు సంపద ఎంత బాగుంటే జాతీయ సంపద కూడా అంత బాగుంటుందన్నారు. ఆత్మ నిర్భర భారత్ ముందు.. ఎవరు ఎన్ని సుంకాలు వేసినా ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. అందుకే ఆత్మ నిర్భర భారత్ అని ప్రధాని నరేంద్ర మోదీ అంటున్నారని వివరించారు. తాను రైతు బిడ్డగా పుట్టానని.. అందుకే రైతులు అంటే తనకు చాలా అభిమానమన్నారు.

## గుజరాత్‌లో ఏకంగా 12 మార్లు కంపించిన భూమి

ఉప్లేటా టౌన్‌లో ఉన్నట్టు పేర్కొన్నారు. దీంతో, పరిసరాల్లోని మూడు తాలూకాల్లో ప్రజలు భయకంపితులు అయ్యారు. ఏం జరుగుతోందో అర్థంకాక ఇళ్లల్లోంచి పరుగులు తీశారు. భారీ కట్టడాలు ఏవీ లేని మైదాన ప్రాంతాలకు పరుగు తీశారు. అయితే, ఈ ప్రకంపనల వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. పాత భవనాల్లో నిర్వహిస్తున్న స్కూళ్లు, కాలేజీలకు జిల్లా యంత్రాంగం ముందుజాగ్రత్త చర్యగా సెలవు ప్రకటించింది. ఇలా వరుస పెట్టి స్వల్పస్థాయి భూప్రకంపనలు సంభవించడాన్ని స్వార్మ్ టైప్ భూకంపంగా పిలుస్తారని అధికారులు చెబుతున్నారు. భూమి పొరల్లో అప్పటికే ఉన్న చీలికల మధ్యకు నీరు చేరి ఒత్తిడి తీవ్రమైనప్పుడు ఇలా భూమి పలుమార్లు కంపిస్తుందని వివరించారు.

## పురగరి క్షత్రియ పెరుక సంఘం పాలకుర్తి మండల నూతన కమిటీ ఎన్నిక..!





జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
పాలకుర్తి మండల పరిధిలోని కుక్కల గూడూరు గ్రామంలో పురగరి క్షత్రియ పెరుక సంఘం నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెరుక సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు.. నూతన కమిటీ సభ్యులకు కందుల సంధ్యారాణి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంఘ ఐక్యతతో పాటు యువతను సంఘ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని, విద్య, ఉపాధి మరియు సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు. సంఘ అభివృద్ధికి నూతన కమిటీ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యుల వివరాలు :-అధ్యక్షులు:పోతరాజుల రాజేందర్ఉపాధ్యక్షులు:నలిమెల సాగర్పనాస తిరుపతిప్రధాన కార్యదర్శి:బుద్దే సాగర్కార్యదర్శులు:కందుల శ్రీనివాస్చెల్లె శ్రీనివాస్కోశాధికారి:-ముద్దసాని సత్తయ్యకార్యవర్గ సభ్యులు:-బుద్దే గంగయ్యబుద్దే చంద్రయ్యబడుగు తిరుపతికందుల సారయ్యకానుగంటి సత్తయ్యఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సంఘ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభంను తొలిగించిన టీఎస్ ఎన్పీడీసీఎల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపిన మడిపెల్లి మల్లేష్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ బొద్రాయికి వెళ్ళే దారిలో విద్యుత్ లైన్ కిందకు ఉండి అటుగా వెళ్లే స్కూల్ బస్ కు తాకే అవకాశం ఉందని టీఎస్ ఎన్పీడీసీఎల్ అధికారులకు తెల్పగానే వెంటనే స్పందించిన అధికారులు శుక్రవారం రోజున ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభామును మార్చినట్లు ఒకటవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు. ఇందిరమ్మ కాలనీలోని విద్యుత్ లైన్ సమస్య తెలిపిన వెంటనే స్పందించిన టీఎస్ ఎన్పీడీసీఎల్ ఏ ఈ,ఫోర్ మెన్,లైన్ ఇన్స్పెక్టర్ రవి,లైన్మెన్ పూర్ణచందర్, లక్ష్మణ్,చందర్,హరీష్,ఎండి షరీఫ్ గార్లకు ఒకటవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ సోషల్ మీడియా ఇన్చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్ స్థానికులు పాల్గొన్నారు

## గీతాంజలి హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
స్థానిక గాంధీనగర్ గీతాంజలి హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాల్లో భాగంగా విద్యార్థులకు మరియు పోషక మహిళామణులకు రంగవల్లి పోటీలు నిర్వహించారు. బాలురకు పతంగుల పోటీలు నిర్వహించడం జరిగింది. నేటి సంబరాల్లో హరిదాసు వేషధారణలో విద్యార్థులను పాల్గొని అందర్నీ ఆకట్టుకున్నారు. సంక్రాంతి సంబరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంది రవీందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థులు వివిధ వేషధారణలో వచ్చారు. ప్రధానోపాధ్యాయులు కంది రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రకృతిలో మమేకమైన పండుగ అని, ముఖ్యంగా రైతులు తాము పండించిన పంట చేతికి వచ్చేది ఈ మాసంలోనే, వారు పంటలను చూసి మురిసి, ఆనందంలో పంట ఇచ్చిన నేలతల్లికి, ప్రకృతికి సూర్య భగవాన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తారు. పండుగ అంటేనే బంధాలను బంధుత్వాలతో పెనువేసుకునే గొప్ప పండుగ అని అన్నారు. సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశంతో మకర సంక్రాంతి అని ,దక్షణాయం నుంచి ఉత్తరానంలోకి ప్రవేశించే సమయాన్ని పుణ్య సమయమును భావిస్తారు. కాబట్టి భోగి,సంక్రాంతి కనుమ మూడు రోజులు చాలా విశిష్టమైనవి. ఈ రోజుల్లో దానధర్మాలు చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని ముఖ్యంగా కనుమ రోజు పాడిపంటలు పండించడానికి ఉపయోగపడే పశువులకు స్నానం చేయించి పూలదండలతో సత్కరించి పశువులలో దైవత్వాన్ని చూడడం గొప్పదని విద్యార్థులకు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పోషకులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో

# చైనా మంజా అమ్మకాలపై విస్తృత తనిఖీలు

- **చైనా మంజా విక్రయించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా గారి ఆదేశాల మేరకు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని చైనా మంజా అమ్మకాలపై విస్తృత తనిఖీలు నిర్వహించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజల ప్రాణభద్రతను కాపాడే లక్ష్యంతో చైనా మంజా అమ్మకాలు,నిల్వలు రవాణాపై పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. చైనా మంజా వల్ల ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, చిన్నారులు మరియు పక్షులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని, గతంలో పలువురు గాయపడిన ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో, ముందస్తు చర్యలలో భాగంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక బృందాలతో మార్కెట్లు, దుకాణాలు, గోదాములు మరియు రోడ్లపై విస్తృత తనిఖీలు చేపట్టారు.చైనా మంజా తయారీ,అమ్మకం, నిల్వ మరియు వినియోగం పూర్తిగా నిషేధించబడినవని పోలీసులు స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజాను విక్రయించినా లేదా వినియోగించినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి చైనా మంజాను వినియోగించకుండా ఉండాలని,తమ పిల్లలను కూడా దాని నుంచి దూరంగా ఉంచాలని సూచించారు. ఎక్కడైనా చైనా మంజా అమ్మకాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల సహకారంతోనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని పోలీసులు తెలిపారు.





## సిపిఐ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 09:
సిపిఐ పార్టీ ఆవిర్భావించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఖమ్మంలో ఈ నెల 18న జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ముద్రించిన వాల్ పోస్టర్లను మండల కేంద్రంలో సిపిఐ నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ సభకు నాయకులతో పాటు కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, మండల కార్యదర్శి కావటి యాదగిరి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సొప్పరి సోమన్న, నవీన్, రవి, వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త గనులు కేటాయించక పోతే సింగరేణికి భవిష్యత్తు లేదు

- **ఏఐటీయుసి నాయకులు సీతారామయ్య, రాజ్ కుమార్**




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
సింగరేణి లో కొత్త గనులు రాకుంటే భవిష్యత్తు లేదని, కొత్త గనుల కోసం ఏఐటీయుసి చేసే పోరాటాల్లో కార్మిక వర్గం కలిసి రావాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం రాత్రి జరిగిన ఏఐటీయుసి ఆర్జీ వన్ జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో ప్రస్తుతం ఉన్న గనులు ఇంకో నాలుగైదు సంవత్సరాల్లో మూత పడుతాయని దీని వల్ల ఇంకో ముప్పై ఏళ్ల పాటు సర్వీస్ ఉన్న కార్మికుల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని వారు పేర్కొన్నారు. సింగరేణి కి కొత్త గనులు వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి గుర్తింపు సంఘం ఏఐటీయుసి వినతి పత్రం ఇచ్చి నెలలు గడిచినా ఇంత వరకు పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. , కేంద్ర ప్రభుత్వం 2015 లో ఎం.ఎం.డి.ఆర్ చట్టం ప్రవేశపెట్టిన సమయం లో కేంద్రానికి టిఆర్ఎస్ మద్దతు ఇవ్వడం వల్ల సింగరేణి కి గనులు రావడం లేదని వారు ఆరోపించారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా బొగ్గు బ్లాక్ ల కోసం సింగరేణి కి దక్కె విధంగా టెండర్ వేసేందుకు అనుమతి ఇవ్వాలని, ప్రైవేటు సంస్థ లకు మరియు జెన్ కో సంస్థ లను టెండర్ వేయకుండా అడ్డుకోవాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ లో ఉన్న సింగరేణి సంస్థ ను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ను డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి లో కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని వారు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వై.వి.రావు, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు గౌతం గోవర్ధన్, గోసిక మోహన్, ఎం.ఎ.గౌస్ తో పాటు ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లూర్దు మాత హైస్కూల్ విద్యార్థులకు అల్పాహారం వితరణ. ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 తల్లాడ (అక్షరం న్యూస్)
తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవం సందర్భంగా అంగర్ రిలీఫ్ వీక్ గా ప్రకటించి ప్రతిరోజు అన్నదానం చేస్తున్నాం ఆ సందర్భంగా శుక్రవారం నారాయణపురం లూర్దు మాత హైస్కూల్ నందు విద్యార్థులకు స్నాక్స్ (అల్పాహారం) వితరణ. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మరియు డిస్టిక్ జాయింట్ సెక్రెటరీదారా శ్రీనివాసరావు , డిస్టిక్ జాయింట్ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి, జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు , మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అంగర్ రిలీఫ్ వీక్ గా ప్రకటించి ఈ వారం రోజులు ప్రతిరోజు అన్న ప్రసాదం వితరణ నిర్ణయించి. 7వ రోజు లూర్దు మాత హైస్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం వితరణ చేశారు . డిసి వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి స్పాన్సర్ చేసినారు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము అన్నారు. పిల్లలందరూ చక్కగా కష్టపడి చదువుకొని పై స్థాయికి వెళ్ళాలని కోరారు, ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నంబూరు కనకదుర్గ ప్రసాద్ మాజీ సెక్రటరీ కిటికీ వెంకటేశ్వరరావు, తోట మురళి, హెచ్ఎం ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పొలం బాట పట్టిన మోడల్ స్కూల్ విద్యార్థులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)జనవరి 09: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్ విద్యార్థులు 'ఫీల్డ్ ట్రిప్లో భాగంగా శుక్రవారం పొలం బాట పట్టారు. మోడల్ స్కూల్ సమీపంలో ఉన్న పంట పొలాల వద్దకు ఆరు నుండి ఎనిమిదవ తరగతి విద్యార్థులను ఉపాధ్యాయులు తీసుకెళ్లి, వ్యవసాయ క్షేత్రంలో జరుగుతున్న పనులను చూపించారు. పొలంలో రైతు కూలీలు ఎలా పద్ధతిగా నాట్లు వేస్తున్నారో గమనించాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. దీంతో ఎంతో ఉత్సహంగా వరి నాట్లు వేసే విధానాన్ని గమనించి, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు స్వయంగా పొలంలోకి దిగి పొలం పనులలో పాల్గొన్నారు. పొలం పనులు చేస్తున్న విద్యార్థులను చూసిన రైతులతో పాటు రైతు కూలీలు, ఉపాధ్యాయులు వారి పనితనాన్ని చూసి అబ్బురపడ్డారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ట్రిప్లో పాల్గొన్న ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కందగట్ల గణేష్, తుమ్మ రవి. శశి కుమారి, మాలతీ, సుకేబ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరికి వెలుగునిచ్చిన మామిడి రాయలింగు కుటుంబం

- **నేత్రదాత కుటుంబాన్ని సత్కరించిన సదాశయ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు**



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
మరణించిన తర్వాత కూడా మరొకరి జీవితాల్లో వెలుగులు నింపడం నేత్రదానంతోనే సాధ్యమవుతుందని ఎన్టీపీసీ నర్రశాలపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మామిడి కుమారస్వామి, టీవీ ఛానల్ జర్నలిస్ట్ మామిడి సత్యనారాయణ సోదరుల తండ్రి మామిడి రాయలింగు నిరూపించారు. రాయలింగు ఇటీవల మరణించగా, ఆయన కుటుంబ సభ్యులు మహత్తర నిర్ణయం తీసుకుని నేత్రదానం చేశారు. దీంతో ఇద్దరికి చూపు ప్రసాదించిన కుటుంబం సమాజానికి ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం వారి నివాసంలో నేత్రదాత రాయలింగు సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్, రామగుండం, కమాన్పూర్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. నేత్రదాత భార్య లక్ష్మి, కూతురు రేణుక, కుమారులు కుమారస్వామి, సత్యనారాయణలను అభినందిస్తూ సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి. మాధవరావు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోపు ఐలయ్య యాదవ్ చేతుల మీదుగా సత్కారించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ "అన్ని దానాల్లోకెల్లా నేత్రదానం అత్యంత గొప్పది. ఒకరి మరణం ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపడం మహా పుణ్యం. ఇటువంటి నిర్ణయం తీసుకున్న మామిడి రాయలింగు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి" అని కొనియాడారు. మరిన్ని కుటుంబాలు కూడా నేత్రదానం వైపు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇదే కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో నేత్రదాత కుటుంబ సభ్యులకు మొక్కను అందజేసి, నేత్రదాతకు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వాల్యా హరీష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ రమణ రెడ్డి, బీజేపీ రామగుండం నియోజక వర్గ ఇంచార్జి కందుల సంధ్యారాణి, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఎథిక్స్ కమిటీ సభ్యులు పందిళ్ళ శ్యామ్ సుందర్, ప్రెస్ క్లబ్ కోశాధికారి రాజ్ కుమార్, జర్నలిస్టులు జక్కం సత్యనారాయణ, డి.చంద్రశేఖర్, బైరం సతీష్, రవి, రఘు, దబ్బేట శంకర్, సాగర్, నాగరాజు, కెనడి, చారి, కృష్ణ, శివ, మనోహర్ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి రఘురామ్ తోపాటు మాజీ కౌన్సిలర్ కల్వచర్ల క్రిష్ణవేణి, కాంగ్రెస్ నాయకుడు రహీం, సేవా సమితి సభ్యురాళ్ళు బిల్లా శ్రీదేవి, రమ్యా యాదవ్ , స్వప్న, శైలజ, స్వరూప పాల్గొన్నారు.

## కోరపల్లి ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



కరీంనగర్/ జమ్మికుంట/జనవరి 09/అక్షరం న్యూస్:
జమ్మికుంట మండల పరిధిలోని కోరపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు . అందులో భాగంగా విద్యార్థినీవిద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో పాఠశాలకు వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మాయిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు . విజేతలైన అమ్మాయిలకు అభినందనలతో పాటు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పి. రాజయ్య, పి శ్రీనివాస్, ఎ. నరహరి , సి. రవికాంత్ రాజు, పి. కుమారస్వామి, పి. రాజు , కె. పద్మ, పి. విజేందర్ రెడ్డి , మైమున్నిసా , శ్రీమన్‌లు పాల్గొన్నారు.

## అడ్డాల మోజెష్ పాస్టర్ పార్థివ దేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 9/అక్షరం న్యూస్ :-
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో అమీనాపురం నందు క్రీస్తు విజయ సహవాసం చర్చ్ పాస్టర్ అడ్డాల మోజెస్ బుధవారం ప్రభువు నందు నిద్రించినారు. ఆ విషయాన్ని తెలుసుకున్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్,భూక్య.మురళి నాయక్ చర్చికి వచ్చి పార్థివదేహానికి ఘనంగా నివాళులర్పించి అడ్డాల మోజేష్ పాస్టర్ ఎంతోమంది అనాధలకు పేదలకు సహాయం చేసిన వ్యక్తి వారు ప్రభువు నందు ఐక్యమైన విషయం తెలియగానే చాలా బాధగా అనిపించింది. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ జీసస్ వేడుకుంటూ ఎల్లవేళలా ఈ చర్చికి వచ్చే పేదలందరికీ నా సహకారం ఉంటుందని చెప్పారు. వారి మరణం పట్ల ప్రగాఢ సంతాపం సానుభూతి తెలియజేయడం జరిగింది.పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ మేకల వీరన్న, ఆర్టిఏ మెంబర్ రావుల మురళి, నీలం దుర్గేష్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, భట్టు. శ్రీనివాస్ ఎక్స్ సర్పంచ్, పోలేపాక నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆయుభ్ ఖాన్, యాదగిరి, బానోత్ బాలు నాయక్, తరాల వీరేష్ యాదవ్,కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, సామ .సుధాకర్, జన్ను కట్టయ్య, యార సాగర్, ఇనుముల కరుణాకర్, టౌన్ మహిళా అధ్యక్షురాలు ప్రభు రాణి, పోలేపల్లి వెంకట్ రెడ్డి, కత్తెరసాల శ్రీనివాస్, లాకావత్ బాలు నాయక్, వేల్పుగొండ ఏలియా, ఆరిద్రపు కుమారస్వామి, మిట్ట గడుపుల . యాకూబ్, రడం. శ్రీనివాస్, సప్పిడి గుట్ట జిపి ఉపసర్పంచ్ బానోతు రవి, సామ ప్రభాకర్, సంఘ.రమేష్ పాల్గొన్నారు.

### యు ఎస్ పి సి ఆధ్వర్యంలో

# నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

- **సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి**
- **జాతీయ పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి**
- **ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమికోపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలి**
- **జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి**
- **పాఠశాలల విలీనం, మూసివేతను నిలిపివేయాలి**
- **తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్.**



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 9/అక్షరం న్యూస్ :-ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ (ఐజాక్టో) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న 'ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణ' పోరాటానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (ఉసపీసీ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఈ పోరాటంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో కేసముద్రం మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు కూడా తమ తమ పాఠశాలల్లో జేబుకు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా విధానాలపై తీవ్రమైన నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుండా చేసిన విద్యా ప్రయోగాలు భవిష్యత్తు తరాలకు తీవ్రమైన అన్యాయం చేస్తాయనీ,ఉపాధ్యాయుల ఆత్మగౌరవం,హక్కులు, రిటైర్మెంట్ భద్రత, విద్యార్థుల భవిష్యత్తు అన్నీ ఒక్కటే నని, వీటిని రక్షంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందనీ అన్నారు.సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని,జాతీయ పెన్షన్ పథకం ( ఎన్పీఎస్ ) ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఒప్స్) పునరుద్ధరించాలని,ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమికోపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలనీ, జాతీయ విద్యా విధానం (నీప్) ను రద్దు చేయాలనీ,పాఠశాలల విలీనం, మూసివేతలను వెంటనే నిలిపివేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిటిఎఫ్ అధ్యక్షులు కీర్తి నాగయ్య మాట్లాడుతూఉపాధ్యాయులు పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని,రాష్ట్ర-జిల్లా-మండల శాఖలు ఇచ్చే పిలుపులకు తక్షణమే స్పందిస్తూ, రాబోయే కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిందిగా ఉద్యోగ ఉపాధ్యాయులందరికి సూచించారు.తదుపరి డ్యూటీ ఉపాధ్యక్షులు భూక్య శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ సమస్యలను చర్చకు తీసుకుని నిర్ణయాత్మక చర్యలు తీసుకోకపోతే,పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయడం తప్ప మరో మార్గం లేదనీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ అధ్యక్షులు గుండు సురేందర్ తో పాటు, యుటిఎఫ్ అధ్యక్షులు భూక్య శ్రీనివాస్, డిటిఎఫ్ అధ్యక్షులు కీర్తి నాగయ్య, టి పి టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, మండల కార్యదర్శి మోహన్ కృష్ణ, వీసం నర్సయ్య, ఊటుకూరి ప్రణయ్ కుమార్, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్, అప్పాల నాగరాజు, ఉప్పరపల్లి పి జి హెచ్ ఎం చంద్రశేఖర్, దురేష్, వినోద్ రాజ్, సంపత్, సురేష్, బిజయ్,తండా సదానందం,యం .యాకాంబ్ర, కె. రాములు ,రాము , అలీ ,శ్రీనివాస్, బాలాషౌరెడ్డి బిక్షపతి , లింగయ్య, నాగరాజు,నాగేందర్,హరికృష్ణ, ,కృష్ణ ,గోపి,రవీందర్, సూర్యనారాయణ శివ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

- **సీఎం కప్ టార్చ్ ర్యాలీ ప్రారంభించిన ఎస్సై క్రాంతి కిరణ్**




మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 9/అక్షరం న్యూస్:-
క్రీడా ప్రతిభను వెలికితీయడానికి యువత క్రీడల్లో రాణించాలని యువతకు, విద్యార్థిని, విద్యార్థులకు ఎస్సై క్రాంతి కిరణ్ టార్చి రాలిని ప్రారంభిస్తూ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సీఎం కప్ క్రీడలు రెండో సెషన్ లో భాగంగా సీఎం కప్ టార్చి రాలిని ఏర్పాటు చేశారన్నారు. క్రీడల పట్ల ఆసక్తి కలగడానికి, క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి సీఎం కప్ క్రీడలు ఇంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ,జాతీయ క్రీడాకారులకు నగదు పురస్కారం అందజేస్తూ ప్రోత్సహిస్తుంది అన్నారు. క్రీడల అభివృద్ధి కోసం స్పోర్ట్స్ యూనివర్సిటీ మరియు స్పోర్ట్స్ స్కూల్ లను ప్రభుత్వం నెలకొల్పిందన్నారు. గ్రామీణ యువతకు, విద్యార్థులుకు ఆ కళాశాలలు,పాఠశాలలో క్రీడల్లో రాణించడానికి,మెలుకువలు నేర్చుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. కాగా స్థానిక ఎంఈఓ మాట్లాడుతూ ఈనెల 8 వ తేదీ ఈ టార్చి ర్యాలీని కలెక్టర్ కార్యాలయంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే ,కలెక్టర్ ఆధ్వర్యంలో టార్చ్రాలిని ప్రారంభించారు. సీఎం కప్ లాంటి క్రీడలు విద్యార్థి దశ నుండే క్రీడలను భాగం చేయడం ఉద్దేశంతో క్రీడలను ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. అనంతరం టార్చి ర్యాలీని ఆర్టిఏ డైరెక్టర్ రావుల మురళి తీసుకొని, ఉత్సాహంగా కదిలారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కోసం ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి పెద్ద ఎత్తున నిర్వహిస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజు, నీలం దుర్గేష్, మేకల వీరన్న, అంబటి మహేందర్ రెడ్డి, దస్రూ నాయక్ , డి వై ఎస్ ఓ ఓలేటి జ్యోతి, ఫిసికల్ డైరెక్టర్స్ కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్, దా మల్ల విజయ చందర్, కే పద్మ, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## వైరాకు 'రవాణా' సెగ.. బోనకల్‌కు ఆఫీస్ తరలింపుపై భగ్గుమన్న విపక్షలు...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 వైరా(అక్షరం న్యూస్)
వైరా నియోజకవర్గ కేంద్రంలో రవాణా శాఖ కార్యాలయం తరలింపు వ్యవహారం రాజకీయ దుమారం రేపుతోంది. వైరాలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా కార్యాలయాన్ని బోనకల్‌కు తరలించడాన్ని వివిధ రాజకీయ పార్టీల నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల వైరా, కొణిజర్ల, తల్లాడ మండలాల ప్రజలకు రవాణా సేవలు అందనంత దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోనకల్ మండల కేంద్రంలో ఆర్టీవో కార్యాలయం ప్రారంభించేందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆదేశాల మేరకు గురువారం బోనకల్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వెనుక ఉన్న స్థలాన్ని వైరా ఎంవిఐ వరప్రసాద్, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాదేవి, యు డి సి ఉపేందర్ ,ఆర్టీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధిని యధావిధిగా కొనసాగించాలి

- **వి బి జి రాంజీ గ్రామీణ పథకాన్ని వెంటనే రద్దు చేయాలి**
- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొడిశాల వెంకన్న**



(అక్షరం న్యూస్)కేసముద్రం:
అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జిరాంజి పథకాన్ని వెంటనే రద్దు చేయాలని తాళ్లపూస పెల్లి గ్రామ సర్పంచ్ కందుకూరు ఉప్పలయ్య వినతిపత్రం సమర్పించారు గ్రామపంచాయతీలో తీర్మానం చేసి కేంద్రాన్ని పంపాలని కోరారు అనంతరం వెంకన్న మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంకు వచ్చినప్పటినుండి ఎన్నో పోరాటాలు సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయుటకు అనేక చర్యలు చేపట్టిందని వారు అన్నారు ఉపాధి రక్షణ కోసం క్షేత్రస్థాయి నుండి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తులస మొగ్గ శేఖర్ వెంకన్న అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత....

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- పెట్రోల్ బంక్ కు 100 మీటర్ల దూరంలో రోడ్డుపై బ్లింకర్స్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు..
- రోడ్డు భద్రత ప్రమాణాలపై పెట్రోల్ బంక్ నిర్వాహకులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 (అక్షరం న్యూస్)
రోడ్డుపై ప్రమాదాల నియంత్రించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత ప్రమాణాలపై శుక్రవారం పెట్రోల్ బంక్ నిర్వాహకులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల ఒక వ్యక్తి దురదృష్టవశాత్తు మరణించినా, వైకల్యం పొందినా ఒక కుటుంబం దెబ్బతింటుందని అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెట్రోల్ బంక్ ఎంట్రీ, ఎగ్జిట్ కు కొద్ది దూరం నుంచి కర్వ్ ఉంటూ ప్రధాన రోడ్డు కలిసే విధంగా అవసరమైన మార్పులు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పెట్రోల్ బంక్ డీలర్లకు సూచించారు. నూతనంగా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే సమయంలో ఎంట్రి, ఎగ్జిట్ వద్ద కర్వ్ తో కూడిన రోడ్డు ఉండేలా చూడాలని అన్నారు. పెట్రోల్ బంక్ ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ లకు దూరంలో ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. పేట్రోల్ బంక్ కు ఇరు వైపులా 100 మీటర్ల దూరంలో రోడ్డుపై బ్లింకర్స్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెట్రోల్ బంక్ లో పని చేసే సిబ్బంది యూనిఫాం ద్వారా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడంపై ప్రచారం కల్పించాలని అన్నారు. పెట్రోల్ బంకు వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ తప్పని సరిగా ఉండాలని, పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సిబ్బందికి సీపీఆర్ ట్రైయినింగ్ అందించాలని, దానికి అవసరమైన కార్యాచరణ తయారు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెట్రోల్ బంక్ వద్ద సెల్ ఫోన్ వాడక పోవడం, వాహన ఇంజన్ ఆఫ్ చేయడం కీలకమని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. జిల్లాలో అధికంగా ప్రమాదాలు జరుగుతున్న 50 రోడ్లను గుర్తించి అక్కడ మున్సిపల్, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవే, రెవెన్యూ, రవాణా శాఖ సంయుక్తంగా పరిశీలించి ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ డి. జగదీష్, డి.ఎల్.ఎం.ఓ. ప్రవీణ్ కుమార్, ఆర్ అండ్ బి డిఈ జి. రాధిక, పౌర సరఫరాల శాఖ కార్యాలయ సిబ్బంది, వివిధ పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 10,942 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 (అక్షరం న్యూస్)
జిల్లాలో యాసంగి సాగు అవసరాలకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, ప్రస్తుతం మన జిల్లాలో 10 వేల 942 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటి వరకు రైతులకు 36 వేల 314 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయ శాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వైరా మండల ప్రభుత్వ పాఠశాలలకు 'ఆల్ ఇన్ వన్ణ స్టడీ మెటీరియల్ పంపిణీ...




ఖమ్మం 9స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 వైరా (అక్షరం న్యూస్)
గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ మరియు వైరా పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వైరా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 'ఆల్ ఇన్ వన్ణ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని వైరా గ్రేట్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు జాలా పుల్లారావు వైరా ఎస్ ఐ పుష్పలా రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎస్ ఐ రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. చదువుతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. మరో ముఖ్యఅతిథి గా లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ, సమాజ సేవలో భాగంగా విద్యారంగానికి తమ వంతు సహకారం అందించడం గర్వంగా ఉందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేస్తూ లయన్స్ క్లబ్ మరియు పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమము లో డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ లగడపాటి ప్రభాకరరావు విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, జెసి సిహెచ్ నాగేశ్వరావు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ తోటకూర శ్రీకాంత్, వుయ్యూరు రామకృష్ణ ఎంఈఓ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# గ్రామాల్లో సుపరిపాలన అందించాలి ..

- మంత్రి పొంగులేటి
- సంక్షమ పథకాలు ఇంటింటికీ చేరాలి..
- సీతారామ ప్రాజెక్టు ద్వారా ఐదు మండలాలకు సాగునీరు
- నూతన సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన సభలో వెల్లడి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 (అక్షరం న్యూస్)
ఇల్లెందు : అభివృద్ధి లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు సుపరిపాలన అందిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఇల్లెందు పట్టణంలోని సింగరేణి పాఠశాల క్రీడా ప్రాంగణంలో నియోజకవర్గ పరిధిలో నూతనంగా గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులకు నిర్వహించిన ఘన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

### ఇంటింటికీ సంక్షమం.. సర్పంచులదే బాధ్యత..

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో అందించిన సుపరిపాలన, అమలు చేస్తున్న సంక్షమ పథకాలను చూసి ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో 69 శాతం విజయాన్ని అందించారని స్పష్టం చేశారు. "సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు పెట్టుబడి సాయం వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలి. ఇందులో సర్పంచులు కీలక పాత్ర పోషించి, పథకాలను ఇంటింటికీ చేర్చాలి" అని సూచించారు.

### త్వరలోనే మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ అధైర్యపడొద్దని, మరో మూడు విడతల్లో అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ఆయన.. డ్వాక్రా రుణాల మాఫీ, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు గుర్తుచేశారు.

### నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత..

ఇల్లెందు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సాగు, తాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి తెలిపారు. "సీతారామ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తాం. దీని కోసం వచ్చే బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయిస్తాం" అని ప్రకటించారు. రాబోయే మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఉత్సాహంతో కార్యకర్తలు సత్తా చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం ..

- మంత్రి పొంగులేటి
- మున్సిపాలిటీల అభివృద్ధికి సర్కార్ కట్టుబడి ఉంది..
- రూ. 3.17 కోట్ల పనుల శంకుస్థాపనలో మంత్రి వ్యాఖ్యలు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 (అక్షరం న్యూస్)
ఇల్లెందు : ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ. 3.17 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇల్లెందు మున్సిపాలిటీకి మహర్దశ పడుతుందని, పట్టణాల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని" పేర్కొన్నారు. ప్రధానంగా పట్టణంలోని 1, 4, 7, 8, 9, 18, 22, 24 వార్డులలో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఇల్లెందును అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, జిల్లా అధికారులు, స్థానిక అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రవాణా మాసోత్సవాలు లో డిటిఓ జగదీష్, ఆర్టిఏ బోర్డు గజ్జెల్లి వెంకన్న , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్వర్ణలత..

- రవాణా మాస ఉత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 (అక్షరం న్యూస్)
ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా మాసోత్సవాలు సందర్భంగా ఖమ్మం జిల్లా రవాణా శాఖ కార్యాలయం నుండి కొత్త మున్సిపాలిటీ వరకు పాదయాత్రగా వెళ్తూ వాహనదారులకు నినాదాలు ఇస్తూ ప్రజలకు హెల్మెట్ ధరించి, సీటు బెల్టు పెట్టుకోవాలని ,మైనర్లకి వాహనాలు ఇవ్వరాదని, అతివేగంగా వాహనాలు నడప రాదని ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆర్టిఏ ఏవో సుధాకర్ ,స్టాఫ్ సీనియర్ అసిస్టెంట్ రత్నరాజు, సీతారాములు , విజయలక్ష్మ , కానిస్టేబుల్ రమేష్ , సరిత , ప్రసన్న, నీచాలా ,ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు జిల్లా ఉపేందర్ , కార్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ నాయకులు మస్తాన్, మధు , ట్రాక్టర్స్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు రాందాస్, ఆటో యూనియన్ నాయకులు లక్ష్మణ్ ,ఉపేందర్, భాస్కర్ నాయకులు పాల్గొన్నారు .

# ఆంజనేయ స్వామి దేవాలయం భూమి వాదంపై గ్రామసభ..

- పాల్గొన్న తల్లాడ తహసిల్దార్ కర్ణాకర్ రెడ్డి, ఎంపీడీవో సురేష్ బాబు, ఎస్సై వెంకటేష్
- ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో
- ముందస్తు పోలీస్ బందోబస్తు ఏర్పాటు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 తల్లాడ (అక్షరం న్యూస్)
ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అంజనాపురం గ్రామం అభయాంజనేయ స్వామి దేవాలయం భూమి వివాదం పై గ్రామపంచాయతీ కార్యాలయంలో కల్లూరు సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ తాసిల్దార్ గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో తహసీల్దార్ కరుణాకర్ రెడ్డి అభయాంజనేయ స్వామి దేవాలయం భూమి వివాదంపై గ్రామ ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దేవాలయం సంబంధించిన భూమి కోర్టులో నడుస్తున్న దృష్ట్యా దేవాలయం ధూపదీప నైవేద్యాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామస్తుల సహకారంతో ఇరువర్గాలకు అనుకూలంగా కమిటీ నియామకం లేక ప్రభుత్వ ఎండోమెంట్ ద్వారా అర్జిత సేవలు కొనసాగించేందుకు అవకాశం కల్పించాలని గ్రామ సభలో చర్చించారు. దీనికి ఇరువర్గాలు ఒప్పుకోకపోవడంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. దీంతో గ్రామసభను వాయిదా వేశారు. గ్రామసభలో ఎలాంటి ఘర్షణలు జరగకుండా తల్లాడ ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామసభలో ఎంపీడీవో సురేష్ సర్పంచ్ నల్ల గొర్ల రాధ ఉప సర్పంచ్ కేతినేని చలపతిరావు ఎస్సై వెంకటేష్ నందిగామ శ్రావణి జయమ్మ రుక్మిణి అరుణ అనుమోలు రామారావు కొమ్మినేని ప్రభాకర్ రావు రామారావు గ్రామ పంచాయతీ కార్యదర్శి రెవెన్యూ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కేసముద్రం మండలంలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్ పార్టీలు

- **మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సమీక్షలో 200కు పైగా బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు**



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 9/అక్షరం న్యూస్ :–కేసముద్రం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కేసముద్రం క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ లోకి భారీ చెరికలు జరిగాయి.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కామెంట్స్ కేసముద్రం మున్సిపాలిటీ చేయడంలో నా పాత్ర ఏమిటో మీ అందరికీ తెలుసు.కష్ట కాలంలో మనవెంబడి ఉన్నవారే మన వారు.సర్వేలన్నీ మన వైపే ఉన్నాయి.గతంలో నేను ఈ ప్రాంతానికి ఎంత మేలు చేసానో మి అందరికి తెలుసుఈ ప్రభుత్వం ఒక దుర్మార్గుడి చేతిలో పడి నాశనం అవుతుంది.ఈ సమయంలో అధికార పార్టీ నుండి మన పార్టీ చేరుతున్నారంటేనె అర్ధం చేసుకోవాలి ఈ ప్రభుత్వ పనితనం గురుంచి. ఈ మండలంలో ప్రతి ఒక్క కార్యకర్తని కలుపుకొని పోయి పని చేయాలి.పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉంది.ఎప్పుడు ఎన్నికల వచ్చినా కేసీఆర్ ముఖ్యమంత్రి. గడపగడపకు మన కార్యకర్త తిరిగి ఈ బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది.కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుంది. తొందర్లోనే కమిటీలు వేసి ప్రతి కార్యకర్తకి శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తాం.ఇందిరమ్మ ఇండ్లని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ఇది ఒక మోసపూరితమైనటువంటి పథకం.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల

ప్రజలు మోసపోయారు!

తెలంగాణ లో ఒక పెద్ద బ్లాక్మెయిలర్ చేతిలో ప్రభుత్వం నడవటం చాలా బాధాకరమైన విషయం.రాబోవు మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం "రైతు భరోసా" నిధులు విడుదల చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు

రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుంది.. సరైన పాలన లేదన్నారు.

మున్సిపాలిటీ ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు.పార్టీ క్యాడర్,యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలి. ప్రజలు,నిరుద్యోగ విద్యార్థులు,ఎన్నికల కోసం వేచి చూస్తున్నారు.ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో చాలా అసమ్మతితో ఉన్నారని వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో 90 శాతం బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల,వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ వివిధ హొదాల్లో ఉన్న సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గోన్నారు.

# ఓదెల పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకల్లో సర్పంచ్ సతీష్



ఓదెల/ పెద్దపల్లి జనవరి 09(అక్షరం న్యూస్)

ఓదెల ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ సతీష్ కనకిరెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా విద్యార్థులు హరిదాసు వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి అదేవిధంగా సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు హరిదాసు గంగిరెద్దులు ముగ్గురు పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ కనకి రెడ్డి మాట్లాడుతూముందస్తుగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలుపుతూ తెలుగు ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే సంక్రాంతి పండుగ ముందస్తుగా పాఠశాలలో జరుపుకోవడం ఎంతో సంతోషమని విద్యార్థులు హరిదాస్ వేచధారణలో అందర్నీ అలరించారని అదేవిధంగా పిండివంటలు ముగ్గుల పోటీలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చాలా గొప్పగా నిర్వహించారని తెలుగు పండగలను ఉట్టిపడే విధంగా కార్యక్రమం నిర్వహించినందుకు ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు ప్రతి ఒక్కరు ఆనందంగా ఈ పండుగ నిర్వహించుకోవాలని అన్నారు ముగ్గుల పోటీలను ఉపసర్పంచ్ శ్రీలత గోపతి మరియు హెడ్మాస్టర్ పద్మావతి పరిశీలించి మొదటి బహుమతి జి. శృతి ద్వితీయ బహువమతి పి. అక్షయ తృతీయ బహుమతి జి సంజన ప్రకటించగా సర్పంచ్ చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.అనంతరం భోగి పండుగ చేసుకొని పాయసం పంపిణీ చేశారు అధ్యాపక బృందం. సర్పంచ్ విద్యార్థుల యొక్క చదువు స్కూల్ లో విద్యార్థుల హాజరుషాతం గురించి తెలుసుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ ఉప సర్పంచ్ శ్రీలత ప్రవీణ్ వార్డ్ సభ్యులు రాచర్ల అశోక్ దూలం సదానందం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముగ్గులు వెనుక ఆధ్యాత్మిక కోణాలు ఉన్నాయి

- **ఐతరాజ్ పల్లి సర్పంచ్ దీకొండ భూమేష్.**




సుల్తానాబాద్ (పెద్దపల్లి జిల్లా), జనవరి 8, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి పాఠశాలలో శుక్రవారం రోజు జరిగిన లో ముగ్గుల పోటికి ముఖ్య ఆతిధిగా గ్రామ సర్పంచి దీకొండ భూమేష్ హజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముగ్గులు వేయడం మన సాంప్రదాయం లో ఒక భాగమని, ఇలాంటి పోటీల తో సాంప్రదాయాన్ని కాపాడుకోగలమని అన్నారు. ముగ్గుల వెనుక సామాజిక, మానసిక, ఆరోగ్య, ఆధ్యాత్మికమైన రహస్య కోణాలు దాగి ఉన్నాయని అన్నారు. పురాతన కాలంలో ముగ్గులు సూచకాలుగా పనిచేసేవని, మన సాంప్రదాయాల్లో నిగూడంగా ఓ జ్ఞానం దాగి ఉందని, మన ఆచార సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు.ఈ పాఠశాల జిల్లాలో మొదటి ఐదు ఉత్తమ పాఠశాలల్లో ఒకటిగా ఉండడం ఉపాధ్యాయుల కృషి,కు నిదర్శనమని కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహకరిస్తానని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి రజని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి , కార్యదర్శి భాస్కర్ రెడ్డి , ఉపాధ్యాయులు డి రవీందర్ , వి తిరుపతి రెడ్డి , ఎన్ శ్రీలత , ఎం వెంకటస్వామి , టి తిరుపతి రావు , అంగన్ వాడి ఉపాధ్యాయులు డి శ్రీలత , ప్రి ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయురాలు కె అనూష తల్లిదండ్రులు,విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిమళించిన మానవత్వం

- **పుట్టినరోజు సందర్బంగా బాధిత కుటుంబం కు ఆర్థిక సాయం**



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి–09(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన మ్యాకల రాజనర్సు గత కొన్ని నెలల క్రితం బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో మృతిచెందాడు. మృతిచెందిన రాజనర్సు కు భార్య తో పాటు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. పెద్దపాప 6వ తరగతి చిన్నపాప 1వ తరగతి చదువుతున్నారుఇంటి యజమానిని కోల్పోయి వీరి కుటుంబం ఇబ్బందుల్లో ఉండటంతో గ్రామ యువకులు పోతుగల్ గ్రామ ఉపసర్పంచ్ కోల కృష్ణగౌడ్ దృష్టికి తీసుకరావటంతో కృష్ణ తన పుట్టినరోజు సందర్భంగా ఎలాంటి హంగు హార్బటాలు చేయకుండా పది వేల రూపాయలు రమ్య కుటుంబానికి అందచేశారు.ఉపసర్పంచ్ కోల కృష్ణగౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న యువకులు, ప్రజాప్రతినిధులు తమ పుట్టినరోజు జరుపుకున్నపుడు ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడం మానవ ధర్మం అని యువత కూడా వృధా ఖర్చులు పక్కన బెట్టి ఇలాంటి సేవ కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని పిలుపు ఇచ్చారుగతంలో తన కుమారుని జన్మదినం సందర్భంగా, అనేక సందర్భాలలో ఇలాగే నిరుపేదలకు అనేక రకాలుగా సహాయం చేయటం జరిగిందని గుర్తు చేశారు.మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జంగరాజు, బండ రమేష్, బాలనర్సు, నాని, కిట్టు,శ్రీకాంత్,తిరుపతి,సాయి, చీకోటి మహేష్, వరి వెంకటేష్,సుమన్,రాము,రాకేష్,గీస శ్రీను, సాగర్, వంశీ,మైసమ్మ యూత్ సభ్యులు పోతుగల్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి న్యాయమూర్తి గణేష్



ఓదెల/ పెద్దపల్లి జనవరి 09(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కొలనూరు ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి దుర్గం గణేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా న్యాయమూర్తి పాఠశాలలో ప్రతి క్లాస్ను పరిసర ప్రాంతాలను పరిశీలించారు అనంతరం ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థాయికి ఎదుగుతారని అదేవిధంగా విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని మోటార్ సైకిల్ నడపడం వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు

ఈ సందర్భంగా న్యాయమూర్తిని ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు అసోసియేషన్ మెంబర్ ఎస్పై కొత్తపల్లి సర్పంచ్ పల్లె కనకయ్య ఎంఈఓ వైరమేష్ ఉప సర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి తోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తో పాటు తదితరులు పాల్గొన్నారు

## సమ్మక్క--సారలమ్మ జాతర ప్రశాంతంగా జరుపుకోవాలి

- **జాతరకు పటిష్ట బందోబస్త్ -- చట్ట ఉల్లంఘనలకు కఠిన చర్యలు**
- **వీణవంక సబ్ ఇన్స్పెక్టర్ ఆవుల తిరుపతి**



కరీంనగర్/వీణవంక/జనవరి 09/అక్షరం న్యూస్:

వీణవంక మండలంలో రానున్న సమ్మక్క--సారలమ్మ జాతర సందర్భంగా శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టినట్లు వీణవంక మండల పోలీస్ అధికారి ఆవుల తిరుపతి తెలిపారు. జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.జాతరను భక్తిశ్రద్ధలతో, చట్ట నిబంధనలకు లోబడి, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. జాతర సందర్భంగా మద్యం సేవించి గొడవలకు దిగడం, అల్లర్లు సృష్టించడం, ట్రాఫిక్కు ఆటంకం కలిగించడం, మహిళలు మరియు భక్తులకు అసౌకర్యం కలిగించే చర్యలు చేస్తే వాటిని సహించబోమని హెచ్చరించారు.చట్టాన్ని అతిక్రమించి ఏ విధమైన గొడవలు, హింసాత్మక చర్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు లేదా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారానికి పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని పోలీస్ అధికారి స్పష్టం చేశారు. అవసరమైతే కేసులు నమోదు చేసి బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.జాతర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, గస్తీ, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పోలీస్ శాఖకు ప్రజలు పూర్తి సహకారం అందిస్తేనే జాతరను సురక్షతంగా, విజయవంతంగా నిర్వహించగలమని ఆయన అన్నారు.

## పిట్టల ఎల్లయ్య పల్లె ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి వేడుకలు ముగ్గుల పోటీలు



ఓదెల/ పెద్దపల్లి జనవరి 09(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు ముగ్గుల పోటీలు ముందస్తుగా సంక్రాంతి సంబరాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ ముదిరాజ్ హాజరయ్యారు ఈ సందర్భంగా సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ సంక్రాంతి సెలవులు రాబోతున్న సందర్భంగా ముందస్తుగా పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అదేవిధంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని ఈ నేపథ్యంలో విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి పండగ తెలుగు ప్రజలకు ఎంతో ముఖ్యమని ఆ తెలుగు ప్రజల కు ఉట్టిపడే విధంగా పండగలు జరుపుకోవడం జరుగుతుందని రంగురంగుల ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని అందరికీ మళ్లీ సంక్రాంతి శుభాకాంక్షలు అన్నారు ఈ కార్యక్రమంలోవార్డ్ మెంబర్స్ బండి రాజ్ కుమార్ పిట్టల నవీన్ స్కూల్ హెచ్ఎం తౌటం సంతోష్ ఉపాధ్యాయురాలు సుమలత అంగన్వాడి టీచర్ మౌనిక విద్యార్థి విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల వైపు దృష్టి వుంచాలి




## జిల్లా క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 (అక్షరం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రువరం , పాల్వంచ, తెలంగాణ సాంఘిక సంక్షమం గురుకుల జూనియర్ కళాశాల గ్రౌండ్ లో జరిగిన జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడా అధికారి ఎం.పరమదామరెడ్డి ఒలంపిక్స్ జండా వూపి జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక లను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో యువత ఎంతో ప్రతిభావంతమైన క్రీడాకారులు ఉన్నారని అన్నారు. జిల్లా పోటీలను గ్రామీణ ప్రాంత్లాలూ నిర్వహించచట ద్వారా క్రీడాకారులు వెలుగులోకి వచ్చి, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలోని నలుమూలల నుంచి సుమారు 150 మంది అథ్లెట్లు పాల్గొనడం ఎంతో సంతృప్తిని కలిగించిందని తెలిపారు. ఈ విధంగా యువత క్రీడాకారులుగా మరింతగా ఎదగాలని ఆకాంక్షంచారు. అనంతరం మెడల్స్ ను సాంఘిక సంక్షమ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అన్వేష్ ,ఫిజికల్ డైరెక్టర్ కె.మల్లేష్ ప్రదానం చేశారు. ఈ పోటీలలో ప్రతిభ చూపినవారిని ఈ నెల

18 వ తేదీ ఆదిలాబాద్ లో జరుగు రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ కు పంపుతామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహీధర్ తేలిపారు , జిల్లా అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేంద్ర పర్యవేక్షణలో అథ్లెటిక్స్ కోచ్‌లు మల్లికార్జున రావు, ఎర్రయ్య,పవన్ లు పాల్గొని ఎంపిక లాను నిర్వహించారు.



# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ టౌన్ ఫీడర్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్ శాఖ మండల అధికారి రాయల ప్రసాద్ తెలిపారు.కావున వినియోగదారులు ప్రజలు రైతులు తల్లాడ, నారాయణపురం, మల్లారం గ్రామాలకు విద్యుత్ సరఫరా లొ అంతరాయం కలుగుతుందని కావున వినియోగదారులు ప్రజలు రైతులు సహకరించాలని ఏఈ రాయల ప్రసాద్ కోరారు.

# విఆర్ విద్యాసంస్థల బ్రోచర్‌నీ విడుదల చేసిన ఎమ్మెల్యే



మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 9/అక్షరం న్యూస్ :-హైదరాబాద్ లోని మియాపూర్ కు చెందిన విఆర్ విద్యాసంస్థల బ్రోచర్ ని శుక్రవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ విడుదల చేశారు. ప్రస్తుతం విద్యని వ్యాపారంగా చేస్తున్న కాలంలో విద్యా దానం సర్వదానాత్ ప్రధానం అని నమ్మే విఆర్ విద్యాసంస్థల చైర్మన్ రమేష్ పేద విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి ఒక రూపాయికి విద్యను అందించడం, ప్రతి ఒక్క వికలాంగ విద్యార్థులకి 50 శాతం రాయితీతో విద్యను అందించడం లాంటి విప్లవాత్మక ఆవిష్కరణలను అభినందించారు. కాలేజీలో ప్రవేశాలకు 9256925641 నంబర్ లో సంప్రదించాలని కళాశాల ప్రతినిధులు తెలిపారు.

# ఇంటి కన్నె గ్రామంలో పారిశుద్ధ పనులు




మహబూబాబాద్ /కేసముద్రం /జనవరి 9/అక్షరం న్యూస్ :- ఇంటి కన్నె గ్రామంలో శుక్రవారం శుభ్రత పరిశుభ్రత కార్యక్రమంలో చెత్త [illegible] క్లీనింగ్,గ్రామంలో ఆరోగ్యం నిత్యం ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉండాలని మార్పు తీసుకురావడానికి ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇలాంటి కార్యక్రమం చేపట్టడం జరిగింది.ముఖ్యంగా ఇంటికన్నె గ్రామంలో యువత ముందుకు వచ్చి ఇలాంటి పనులకు ఎంతో ఉత్సాహ చూపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యదర్శి సరిత, గ్రామ సర్పంచ్ భూక్య మశీగ్య, ఉప సర్పంచ్ గణపారపు రమేష్, వార్డు సభ్యులు నలమాస సందీప్,బెజ్జం శివ,బోల రమేష్, గ్రామస్తులు గంధసిరి వెంకటేష్,అమరాజు, సోమయ్య,జక్కుల,వెంకన్న మురళి పాల్గొనడం జరిగింది.

# మనిషి ఆత్మహత్య పరిష్కారం కాదు బ్రతికుండి సాధించుకోవాలి ఎసిపి




ఓదెల/ పెద్దపల్లి జనవరి09(అక్షరం న్యూస్)

ఓదెల మండలం లోని పెద్ద కొమిర గ్రామంలో ఇటీవల మరణించిన సిరిసిల్ల బ్రాంచ్ బెటాలియన్ కానిస్టేబుల్ శివాజీ ముదిరాజ్ స్మారక అర్థం కాల్వ శ్రీరాంపూర్ ఓదెల రెండు మండలాల సెటిల్ టోర్నమెంట్ను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ యాదవ్ మరియు సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి టోర్నమెంట్ను ప్రారంభించారు సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ మనిషి ఆత్మహత్య పరిష్కారం కాదని గుర్తించాలి పోలీస్ అంటే ఒక ధైర్యం పోలీస్ అంటే ఒక నమ్మకం అలాంటి పోలీస్ అయి ఉండి ఇలాంటి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం మృతి చెందిన పోలీస్ కానిస్టేబుల్ శివాజీ కుటుంబ సభ్యులకు పోలీసు వారి తరపున ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ వారికి ఎప్పటికీ అండగా ఉంటామని మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అదేవిధంగా శివాజీ చిన్న వయసులోనే మంచి ఉద్యోగం సంపాదించి అకాల మరణం చెందడం బాధాకరం తనకు రెండేళ్ల కుమారుడు చూసి ఎంతో బాధ అనిపించిందని ఈరోజు శివాజీ మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమైన విషయం శివాజీ మా కుటుంబా సభ్యుడు మా పోలీస్ అని తన కుటుంబానికి అన్ని సహాయ సహకారాలు మా వంతు తప్పకుండా అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు ముఖ్యంగా గ్రామంలో ఉన్న యూత్ యూత్ అంటే 30 35 సంవత్సరాలు వైసె కాదు 55 సంవత్సరాల వరకు కూడా యువత అని భారతదేశ ఆరోగ్య ప్రమాణాల ప్రకారం మనిషి 55 సంవత్సరాల వరకు యూత్ అని ఇప్పుడున్న పరిస్థితులలో మెడికల్ సదుపాయం పెరిగిందని దాని ప్రకారం 55 సంవత్సరాలు ఉన్న ప్రతి వ్యక్తి యువతని మనిషి పుట్టుక సామాన్యమైనది చాలా విలువైనదని దేవుళ్ళు ఎలా ఉంటారో తెలవదు మనకు కనపడరు మనము మనిషై పుట్టిన తర్వాత అందరికీ కనబడుతం కష్టసుఖాలు ఉంటాయి ఎన్నో బాధలు వస్తాయి అన్నిటినీ తట్టుకొని నిలబడాలి అంతేతప్ప ఆత్మహత్య పరిష్కారం కాదని బాధలుంటే చెప్పుకోవాలి స్నేహితుల తోటి పంచుకోవాలి మాలాంటి వాళ్లకు చెప్పుకోవాలి అప్పుడే ఏదైనా పరిష్కారం దొరుకుతది అంతే తప్ప ఆత్మహత్య పరిష్కారం కాదని తన మృతితో ఆ కుటుంబానికి తీరని అన్యాయం జరిగిందని ముఖ్యంగా యువకులు మద్యం మత్తు పానీయాలు గంజాయి దూరంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి స్థానిక ఎస్ఐ ది కొండ రమేష్ సర్పంచ్ గోలి లింగారెడ్డి ఉపసర్పంచ్ మూల సంపత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి తోపాటు మృతుడి శివాజీ కుటుంబ సభ్యులు భార్య తేజస్వి కుమారుడు రుక్విత్ మృతుడి అన్నలు కుమార్ శ్యామల శ్రీనివాస్ రమ్య మరియు అక్కలు శారద రాజయ్య సమ్మక్క శ్రీనివాస్ మల్లేశ్వరి మరియు సెటిల్ టోర్నమెంట్ యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు



# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా ఉప వైద్యాధికారి రాజగోపాల్



కరీంనగర్/చిగురుమామిడి/జనవరి 09 (అక్షరం న్యూస్)

చిగురు మామిడి మండలం ఇందుర్తి, సుందరగిరి గ్రామాలలో ప్రభుత్వ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరం శుక్రవారం ఏర్పాటు చేయగా,వైద్య శిబిరాన్ని జిల్లా ఉప వైద్యాధికారి రాజగోపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఆదేశాల మేరకు జనవరి 09 నుండి 23 వరకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.రక్తపోటు, మధుమేహం, రక్త వైద్య పరీక్షలు చేయడం జరిగిందని, అవసరమైన వారికి మందులు కూడా పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఇందుర్తి లో 158 ఓపీలు చూడడం జరిగిందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందుర్తి సర్పంచ్ చింత పూల నరేందర్, సుందరగిరి సర్పంచ్ జంగా శిరీష రమణ రెడ్డి,డాక్టర్ సంతోష్ కుమార్, సూపర్వైజర్ హేమలత, ఏఎన్ఎం కవిత, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు రమేష్‌ను దూషించిన కార్కూరి రాంచందర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

## బెల్లంపల్లిలో నల్లబ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన ప్రదర్శన.

మంచిర్యాల జిల్లా /బెల్లంపల్లి /జనవరి 9/అక్షరం న్యూస్ –

ఎన్టీవీ బెల్లంపల్లి నియోజకవర్గ రిపోర్టర్ అందుగుల రమేష్‌ను అకారణంగా దూషించి, చంపుతామని బెదిరించిన మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ నాయకుడు కార్కూరి రాంచందర్‌పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బెల్లంపల్లిలో జర్నలిస్టులు భారీ నిరసన చేపట్టారు.పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ.. ఎన్టీవీలో వచ్చిన ఒక కథనంపై కక్ష గట్టిన రాంచందర్, రిపోర్టర్ రమేష్‌కు ఫోన్ చేసి ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ, ప్రాణాలు తీస్తామని బెదిరించడం అమానుషమని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛను అణచివేసేలా ప్రవర్తించడం సరికాదని, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వారు ఇలా వ్యవహరించడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.

రాంచందర్‌పై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, లేనిపక్షంలో ఈ నిరసన కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రాంచందర్‌పై జర్నలిస్టులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పులియల రాజు, ఉప్పులేటి లక్ష్మణ్, కోలా వెంకటేష్, వికాస్ యాదవ్, తణుకు కృష్ణమూర్తి, కొలిపాక శ్రీనివాస్, మేకల భీమన్న, దాసరి తిరుపతి, బడుగు శ్రీనివాస్, ఇడి దివేని రాధాకృష్ణారావు, నగరం నిరంజన్, కలువల ప్రతాప్, మోసం శ్రీనివాస్, గరిగ వేణుగోపాల్, వేముల వెంకటేష్, ఇందురి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి.అబ్బాస్**




జనగామ జిల్లా అక్షరం/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), జనవరి 09: కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించి ఉద్యమాలను నిర్వహించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి. అబ్బాస్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశానికి పొదల నాగరాజ అధ్యక్షత వహించగా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి. అబ్బాస్ తో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చేసి కోట్లాది మంది గ్రామీణ నిరుపేద కూలీలకు నష్టం కలిగించే విబిజీ రాంజీ పథకాన్ని తీసుకరావడం ఎంత వరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని వెంటనే ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి గ్రామాల సంపూర్ణాభివృద్ధికి కృషి చేయాల ని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు స్థానిక పోరాటాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, కాసాని పుల్లయ్య, మైలారపు వెంకటేశ్వర్లు. ఇంజే వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ అయాజ్ కు సన్మానం

**గ్రేడ్ వన్ కమిషనర్ నుండి స్పెషల్ గ్రేడ్ కమీషనర్ గా పదోన్నతి పొందిన మహ్మద్ అయాజ్**



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 9/అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మహమ్మద్ ఆయాజ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ వన్ కమిషనర్ నుండి స్పెషల్ గ్రేడ్ కమిషనర్ గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం 11వ వార్డుకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ బిట్ల తిరుపతి కమిషనర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగిసినప్పటినుండి పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పట్టణ పరిశు భ్రతనే లక్ష్యంగా ప్రతి వార్డులో ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ పట్టణ ప్రజల కు అన్నివేళలా అందుబాటులో ఉంటూ పన్నుల వాసుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టిన కమిషనర్ కు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి రంగోలి వేడుకలు



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 09/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ముందస్తు సంక్రాంతి రంగోలి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల ముగ్గుల్ని వేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఇన్చార్జ్ శ్రీధర్, లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ రికార్డులు అనధికారికంగా నమోదు చేసిన సీనియర్ అసిస్టెంట్ ఇంతియాజ్ అలీ సస్పెండ్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-09 అక్షరం న్యూస్;

రెవెన్యూ రికార్డులను అనధికారికంగా నమోదు చేసినందుకు గాను ధర్మారం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటేషన్ పై సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఇంతియాజ్ అలీ సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పస్తుతం ధర్మారం తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా డిప్యూటీషన్ పై పని చేస్తున్న ఇంతియాజ్ అలీ గతంలో పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ , రికార్డుల నిర్వహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో రెవెన్యూ పహాణిలో పేరు తప్పుగా అనధికారికంగా నమోదు చేశారని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కు ఇటీవల సంబంధిత పట్టాదారు అందించిన ఫిర్యాదు పై కలెక్టర్ స్పందించి పెద్దపల్లి తహసిల్దార్ ను నివేదిక ఇవ్వవలసిందిగా ఆదేశించారని, పెద్దపల్లి తహసిల్దార్ అందించిన నివేదిక ప్రకారం రికార్డులను అనధికారికంగా నమోదు చేసినట్లు తేలిందని తెలిపారు.అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి జిల్లా కలెక్టర్ సీనియర్ అసిస్టెంట్ ఇంతియాజ్ అలీ ను సస్పెండ్ చేస్తున్నట్లు, సస్పెన్షన్ కాలంలో అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ దాటి వెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఆర్.జి 1 ఏరియా లో డైరెక్టర్ (ఈ ఎం ) శ్రీ యం. తిరుమల రావు పర్యటన




జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఏరియా. 1 వర్క్ షాప్ లో శుక్రవారం ఉదయం 10:00 గం. లకు డైరెక్టర్ (ఈ ఎం ) యం. తిరుమల రావు సందర్శించారు. ముందుగా ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరచి ఉద్యోగులను ఉద్దేశించి పని చేయు స్థలాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బొగ్గు ఉత్పత్తి లో తమ వంతు భాగస్వామ్యం, భద్రత, ఉద్యోగుల సంక్షేమం గురించి వివరించారు. అనతరం అధికారులు,ఉద్యోగులు,నాయకులు,మహిళా ఉద్యోగుల సన్మానం చేసినారు. ఈ కార్యక్రమం లో ఆర్. జి 1 ఏరియా జి. యం. . డి. లలిత్ కుమార్ ఎస్.ఓ టు డైరెక్టర్ (ఈ ఎం) విజయ్ శేఖర్ బాబు, ఏ.జి.ఎం (ఈ ఎం ) రామ్మోహన్, డి.జి.ఎం (ఈ ఎం ) జితేందర్ సింగ్, ఫిట్ సెక్రటరీ బలుసురవి ఇతర అధికారులు చంద్రశేఖర్, రాజ్ కుమార్, హరీష్ కుమార్, రామకృష్ణ, ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు తర్వాత సి.హెచ్.పి కి వెళ్ళిఅక్కడి ఉద్యోగులతో మాట్లాడుతూ వారు అత్యధికంగా 135 రేకులను పంపడాన్ని అభినందించారు.కంపని మనకు అప్పగించిన పనిని సక్రమంగా నిర్వహించాలని గుర్తింపు తప్పకుండ ఉంటుందని తెలియచేసారు. అనతరం అక్కడి ఉద్యోగులు,కార్మిక సంఘాల నాయకుల సన్మానం చెసినారు. ఈ కార్యక్రమం లో ఆర్. జి 1 ఏరియా జి. యం. డి. లలిత్ కుమార్ ఎస్.ఓ టు డైరెక్టర్ (ఈ ఎం) విజయ్ శేఖర్ బాబు, ఏ.జి.ఎం (ఈ ఎం ) రామ్మోహన్, డి.జి.ఎం (ఈ ఎం) పైడిశ్వర్ ,నారాయణ మూర్తి ,కార్మిక నాయకులు ఇతర అధికారులు ఆఫీస్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అనతరం మేడిపల్లి ఓ.సి.పి కి వెళ్లి పరిశీలించారు. అక్కడ అధికారులసన్మానం అనతరం ప్రాజెక్ట్ ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్. జి 1 ఏరియా జి.యం. శ్రీ. డి. లలిత్ కుమార్, జి.యం సోలార్ సీతారాం, ఎస్.ఓ టు డైరెక్టర్ (ఈ ఎం)విజయ్ శేఖర్ బాబు, ఏ.జి.ఎం(ఈ ఎం ) రామ్మోహన్, ఎం.ఓ.సి.పి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎల్.రమేష్, ఏ.జి.ఎం సోలార్ శ్రీనివాస్, డి.జి.ఎం (ఈ ఎం)జితేందర్ సింగ్, డి.జి.ఎం సివిల్ వరప్రసాద్, ఏ.ఎస్.ఓ. లక్ష్మీరాజు, డి.జి.ఎం ఎక్స్ప్లోరేషన్ రమేష్, ఎస్టేట్స్ సాంబశివ రావు, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డైరెక్టర్(ఈ ఎం) శ్రీ యం. తిరుమల రావు గారు స్థానిక ఆర్.జి 1 టి.టి.సి ని పరిశీలించారు.అక్కడ హెచ్.ఇ.ఎం.ఎం సిములేటర్స్ ని తనికిచేసారు. ఈ కార్యక్రమం లో జి.యం సోలార్ సీతారాం, ఎస్.ఓ టు డైరెక్టర్ (ఈ ఎం)విజయ్ శేఖర్ బాబు, ఏ.జి.ఎం(ఈ ఎం) రామ్మోహన్, ఏ.జి.ఎం ఎస్.టి.పి.పి ఆర్.జి. బిపిఏ కొ ఆర్డినేటర్ ఎస్.శ్రీనివాస్ , అధికారులు మరియు ఇతరసిబ్బంది పాల్గొన్నారు.

# వేడుకగా ముందస్తు సంక్రాంతి సంబరాలు




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -09(అక్షరం న్యూస్ ) ముస్తాబాద్ మండలం లో పలు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను వేడుకగా నిర్వహించారు.ముత్యాల ముగ్గుళు ,, భోగి మంటలు, గొబ్బిళ్లు, సంప్రదాయ వేషధారణలతో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. నిత్యం ఏకరూప దుస్తుల్లో కనిపించే వారంతా సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల ల ప్రాంగణాన్ని రంగవల్లులతో తీర్చిదిద్దారు. పొంగళ్లు, వివిధ వంటలు చేసి నోరూరించారు. భోగి మంటలు వేశారు. గాలి పటాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కరస్పాండెంట్లు.మాట్లాడుతూ భవిష్యత్తు తరాల వారికి మన సాంప్రదాయాలు, కట్టుబాటులు, పండుగలు గుర్తుఉండేలా నిర్వహించడం ఆనం దంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన రంగవల్లులను పరిశీలించి ఉత్తమ ము గ్గులను ఎంపిక చేసి వారికి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమం లలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# దసరా మండపంలో రామయ్యకు ఘనంగా రాపత్తు ఉత్సవం




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 (అక్షరం న్యూస్)

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో నేడు రామయ్యకు అట్టహాసంగా రాపత్తు ఉత్సవం నిర్వహించబడింది. శుక్రవారం సాయంత్రం గం.3.00లకు ఆలయం నుంచి మంగళ వాయిద్యాలతో భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సెంటర్ వద్ద గల ‹దసరా మండపం› వద్దకు స్వామివారిని తీసుకువెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రాపత్తు ఉత్సవంలో కోలాటాలు, భజనల మధ్య స్వామివారు వేంచేయగా, కళాకారుల సంగీత గానం, నృత్యాలతో శ్రీసీతారామచంద్రస్వామివారి ఆఫీసర్ కె.దామోదర్రావు మారుతి నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డాః:ఎస్. ఎల్. కాంతారావు, డాః: బి. సుబ్బరాజు, ఎస్.ఎన్.వి రామారావు, డాః:పి. రాజశేఖర్, డాః: పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భద్రాచలం దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ సహకారం అందించగా, జి.వి.వి. సుదర్శన్రావు, డాః:, జయభారతి, డాః:ఏ, మోహన్రావు, డాః:బి. సీతారామరాజు, జి.రాజారెడ్డి, పి.రమేష్, అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మేడా శంకరయ్య - సుశీలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 1.57 లక్షలతో సేవా కార్యక్రమాలు



**•18 రోజుల్లోనే గ్రామంలో పలు సౌకర్యాలు ఏర్పాటు ..**

**• విప్పలమడక గ్రామ సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణి వెల్లడి .**

. ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా 9 (అక్షరం న్యూస్)

వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 1.57 లక్షలతో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించామని ఆ గ్రామ సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణి తెలిపారు. కేవలం 18 రోజుల్లోనే ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5 సామాజిక కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. విప్పలమడక గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో సర్పంచ్ హేమిమా చక్రపాణి మాట్లాడుతూ మేడా శంకరయ్య – సుశీలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.75 వేలతో గ్రామంలో 100 వాట్స్ ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో వైరాకు చెందిన పురుగు మందుల వ్యాపారి కొప్పుల వెంకటప్పారావు సహకారంతో 20వేల రూపాయల విలువ చేసే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని వివరించారు. గ్రామానికి చెందిన ఇమ్మడి పెద్ద వెంకయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గ్రామ పంచాయతీ కార్యాలయానికి రూ. 12 వేలు విలువచేసే వాటర్ ప్యూరిఫైయర్ ను అందజేశారని పేర్కొన్నారు. ఇదే గ్రామానికి చెందిన మన్నెం నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మన్నెం సాయి ఈ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయానికి 30 వేల రూపాయల విలువచేసే లాప్టాప్ ను అందించేందుకు ముందుకు వచ్చారని వివరించారు. విప్పలమడక గ్రామంకు గోపాలమిత్రను నియమించాలని, నూతన పశువుల స్టాండును ఏర్పాటు చేయాలని, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధం సమస్యలను పరిష్కరించాలని, అంగన్వాడి కేంద్రాల్లో ఖాళీగా ఉన్న టీచర్, ఆయా పోస్టులను భర్తీ చేయాలని, మిషన్ భగీరథ పంపు ఆపరేటర్ ను నియమించాలని తదితర అంశాలపై తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, ఉప సర్పంచ్ బూర్గు లూర్థమ్మ, మాజీ ఉప సర్పంచులు కొలికొండ వీరభద్రరావు, వీరపనేని చెన్నకేశవరావు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వరరావు, సొసైటీ మాజీ డైరెక్టర్ దేవభక్తిని అర్జున్ రావు, వార్డు సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాలతో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**ఫుడ్ ఫెస్టివల్ లో పిల్లల వంటకాలు**



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 9/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో రంగురంగుల రంగవల్లులతో పాఠశాల ప్రాంగణాన్ని తీర్చిదిద్దిన బాలికలు పతంగులతో సరదా సరదాగా ఆటలాడిన బాలురు తెలంగాణ ప్రాంత ప్రజల సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన సంక్రాంతి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు జారిన అంజూమ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే అన్ని పండుగలలో సంక్రాంతి పండుగకు ప్రాధాన్యత సంతరించుకున్నదని, రైతులు ఆరు నెలలు కష్టపడి పండించిన పంటలు తన చేతికి రావడంతో ప్రతి రైతు ఇంట్లో ఆనందోత్సవాలు నిండి ఉంటాయని కొత్తగా వచ్చిన ధాన్యముతో ప్రసాదాలు వండి దేవునికి నివేదన చేయడం జరుగుతుందని,ఆ తర్వాతనే ఆ ధాన్యాన్ని రైతులు వాడుకుంటారని అలాగే రైతులు నిత్యం వాడుకునే పనిముట్లను, ఎడ్లను అలంకరించి దేవుని ప్రార్థనలో పాల్గొనడముతో ప్రకృతి ఆరాధన కనబడుతుందని పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.రాజేందర్, జి.రమేష్, ఎన్. సంతోష్ కుమార్,బి. ఐలయ్య,ఆర్. స్వామి, ఏ. స్రవంతి జి.రేణుక విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఉదయం జరిగిన ఫుడ్ ఫెస్టివల్ అందరిని అకర్శించింది.

# గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గంజాయి రహిత సమాజం లక్ష్యంగా అందరూ కృషి చేయాలని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సూచించారు. మాదక ద్రవ్యాల నియంత్రణ, ట్రాఫిక్, సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్, తదితర అంశాల పై అవగాహనా, ప్రజలలో, యువత, విద్యార్థులలో చైతన్యం, నేరా నియంత్రణ ముందస్తూ చర్యల్లో భాగంగా రామగుండం ఎస్టీ కాలనీ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ, గోదావరిఖని ఏసీపీ లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగానికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యమని. ప్రధానంగా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అలవాటు పడకూడదన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రధానంగా



గంజాయి సాగు, వినియోగం, రవాణాకు పాల్పడితే తీవ్రమైన శిక్షలు అనుభవించాల్సి ఉంటుందని చెప్పారు. విద్యార్థులు, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు గంజాయి, డ్రగ్స్ వల్ల వ్యక్తిగతంగా తమకు, సమాజానికి కలిగే నష్టాలను గుర్తించాలని, వాటిని సంపూర్ణంగా నిర్మూలించేందుకు కృషి చేయాలని డీసీపీ సూచించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగం, రవాణాపై పోలీసులకు సమాచారం అందించాలని డీసీపీ ఈ సందర్భంగా కోరారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంలో ప్రజలకు పలు ముఖ్య సూచనలు, ఆదేశాలు, హెచ్చరికలను డీసీపీ జారీ చేశారు.రోబోయే మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలు శాంతియుతంగా, నియమావళి ప్రకారం వ్యవహరించాలి. ఎన్నికల విధానాలను భంగం చేయగల ఏవైనా అక్రమ కార్యకలాపాలు, వ్యక్తి గత దూషణలు, హింసాత్మక చర్యలు పాల్పడకూడదని, ఏదైనా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు.ప్రజలు ఓటు హక్కును వినియోగించేటప్పుడు ఇతరుల హక్కులను ముప్పు లేకుండా గౌరవించాల్సిన అవసరాన్ని డీసీపీ ప్రత్యేకంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి కదలికలపై పోలీసు నిఘా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరి భద్రత, శాంతియుతంగా ఎన్నికల నిర్వహణ కీలకమని డీసీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్ ఐ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.




# ఆర్.జి.1 ఏరియా లేడిస్ క్లబ్ ఆద్వర్యంలో బొమ్మల కొలువు






జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఇల్లందు క్లబ్ లో శుక్రవారం ఆర్.జి.1 లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ అద్యక్షతన "బొమ్మల కొలువు" అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతితులుగా సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్ సతీమణి శ్రీమతి ఎల్.వి. మాలతి సూర్యనారాయణ, సంస్థ డైరెక్టర్ (ఇ.అండ్.యం) తిరుమల్ రావు, సంస్థ డైరెక్టర్స్ శ్రీమతి కె. విజయ లక్ష్మి వెంకటేశ్వర్లు, పద్మ తిరుమల రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయను కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ముఖ్య అతిథులు డైరెక్టర్ క్యాంపు ఆఫీస్ నుండి భారీ ఎత్తున ఊరేగింపుతో రావడం జరిగినది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ బొమ్మల కొలువులో మన సంస్కృతి సంప్రదాయం ఉట్టి పడేలా ఉన్నాయని ఇందులో ప్రత్యేకంగా7 వైకుంఠ ద్వారాలు చేదా బావి, పొలము, భోగి పండ్లు పోసే కార్యక్రమం, సమ్మక్క సారలమ్మ, చిలకలగుట్ట, నవగ్రహవనాలు, రాశి వనాలు, ఏడు విష్ణుద్వారాలు తో గరుడ ప్రవేశం, అమ్మోరు, శివుడు, రైసింగ్ తెలంగాణ, శాంతి బౌద్ధ విగ్రహం, ప్రాచీన వస్తువులు అన్ని ప్రదర్శించారు. ఈ విధంగా పల్లెటూరి వాతావరణన్ని సృష్టించి పూర్వపు చరిత్రని ప్రస్తుత వారికి తెలిపేలా బొమ్మల కొలువును ఏర్పాటు చేసిన కుటిరం, మంచే, సంక్రాతి సంబురాలలో ఏర్పాటు చేసే , చుట్టు ప్రక్కల పల్లెటూరి వాతావరణం, చేదాబావి, సమ్మక్క సారక్క సంస్కృతి అనే వివిధ రకాల బొమ్మలతో పలు అంశాలపై అవగాహన కలిగేలా బొమ్మలను ఏర్పాటు చేశారు. అలాగే తెలంగాణ సాంస్కృతీ సాంప్రదాయాల పురాతన పనిముట్లు, ప్రత్యేక ఆకర్షణ నిలిచాయి, ధనుర్మాసం సందర్భంగా దశవతారాలు వేషాదారణ తత్తంతో ఉట్టి పడే విధంగా వివిధ అలంక్రుత "బొమ్మల కొలువు" నిర్వహించటం జరిగింది ఈ బొమ్మల కొలువు వలన అందరికీ శుభం జరుగుతుందని తెలిపారు.మొదట వచ్చిన అతిథులు గణపతి పూజ చేసి ప్రారంభించి పాలు పొంగించి వేడుకలు నిర్వహించడం జరిగినది. అలాగే బొమ్మల కొలువులో గణపతి దేవునికి మంగళ హారతులు ఇచ్చి అందరి మీద కరుణ కటాక్షలు ఉండాలని కోరారు .ప్రతి ఏటా నిర్వహించే "బొమ్మల కొలువు" ఎంతో రమ్యంగా ఉంటుందని , ఇక్కడి వాతావరణం చూడ చక్కని దృశ్యాలతో ఆకట్టు కునేలా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా లేడీస్ క్లబ్ సభ్యులు చేసిన ఆధ్యాత్మికతతో దశావతారాల థీమ్ బొమ్మల కొలువు అంగరంగ వైభవముగా సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆర్జీ.1,2,3 జియంలు డి. లలిత్ కుమార్ గారు, మధుసూదన్, ఆర్జీ రేజియన్ క్వాలిటి జియం సుజోయ్ మజుందర్, రెస్క్యూ జియం శ్రీనివాస రెడ్డి, , త్రిప్తి అంబర్ కిషోర్ జా కమిషనర్ ఆఫ్ పోలీస్ సతీమణి, ఆర్జీ.1,2,3 మరియు ఎ యల్ పి , ఇతర ఏరియాల జియంల సతిమణులు బి. వనజ వెంకటయ్య, ఎస్. తిరుమల, సుప్రియ సుజోయ్ మజుందర్, కె. వాణి శ్రీనివాస రెడ్డి, ఎన్. అలివేణి సుధాకర రావు, ఉమ శ్రీనివాస్, వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, సునీత రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మీ రఘు కుమార్ మరియు ఆర్జీ.1 ఏరియాలోని అన్ని గనుల మరియు డిపార్ట్మెంట్ శాఖ అధికారులు అధికారులు, లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరీష చంద్రశేఖర్, లేడిస్ క్లబ్ కమిటీ సభ్యులతో పాటు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# అశ్వారావుపేట నుంచి రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయ పథకాల ప్రారంభం





- రైతు అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- తెలంగాణ వరి ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 (అక్షరం న్యూస్)

రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ప్రకృతి/సహజ వ్యవసాయ విధానాల అమలుకు అశ్వారావుపేటను కేంద్రంగా చేసుకొని శ్రీకారం చుట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ, సహకార మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భారీ నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పథకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు మేళా, టీజీ ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూసార పరీక్ష–ఆయిల్‌పామ్ పత్రాల సమగ్ర పరిశీలనా ప్రయోగశాల, నేషనల్ మిషన్ ఆఫ్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమాలను మంత్రులు ప్రారంభించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో బయోడైవర్సిటీ పార్కు ఏర్పాటు, రూ.5 కోట్లతో బాలికల వసతి గృహ నిర్మాణం, రూ.3 కోట్లతో 3 కిలోమీటర్ల బీటీ రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వ్యవసాయ యంత్ర పరికరాలు, ఆధుని సాంకేతిక సేద్య పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, యాంత్రీకరణ సామగ్రితో ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను మంత్రులు పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. అనంతరం రైతు మేళాలో పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ..దివంగత నేత ఎన్టీఆర్ మంజూరుతో సుమారు 35 సంవత్సరాల క్రితం స్థాపించిన అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల దేశ విదేశాల్లో నిపుణులను తయారు చేస్తున్న ప్రతిష్టాత్మక సంస్థగా ఎదిగిందన్నారు. ఈ కళాశాల అభివృద్ధికి వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రూ.8 కోట్ల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ కళాశాల కంటే మిన్నగా అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏ పంట వేసినా పండించే సామర్థ్యం ఉన్న రైతులు ఉన్నారని ప్రశంసించారు. ఆయిల్‌పామ్ సాగులో కోకో, మిరియాలు, జాజి వంటి అనుబంధ పంటలను కూడా రైతులు విజయవంతంగా సాగు చేస్తున్నారని తెలిపారు. గిరిజన రైతులు అధికంగా ఉన్న ఈ జిల్లాలో గోదావరి జలాలతో పాటు అధిక ఆదాయం ఇచ్చే ఆధునిక పంటలను సాగు చేసి జిల్లా తెలంగాణకే కాకుండా దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారని, చిన్న, సన్నకారు, గిరిజన, బీసీ రైతుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చొరవతో 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. 2047 నాటికి వ్యవసాయ రంగం ద్వారా 400 బిలియన్ డాలర్ల ఆదాయం సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ :వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం రెండూ రైతులకు అత్యంత ఉపయోగకరమైన పథకాలన్నారు. గతంలో నిలిచిపోయిన యాంత్రీకరణ పథకాలను పునఃప్రారంభించి 50 శాతం సబ్సిడీతో రైతులకు యంత్ర పరికరాలు అందించడం శుభపరిణామమన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.31 లక్షల మంది రైతులకు రూ.101 కోట్ల వ్యయంతో వ్యవసాయ పరికరాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో నాచురల్, ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వరి ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని, ఈ సీజన్‌లో 148 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి జరిగిందన్నారు. వరి కొనుగోలులో 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంతో పాటు బోనస్ కూడా అందజేస్తున్నామని చెప్పారు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ :గుమ్మడవెల్లి ప్రాజెక్టు రింగ్‌బండ్ నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ముడిపడి ఉన్నందున ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని కోరారు. అశ్వారావుపేటలోని అంకమ్మ చెరువు నుంచి లోతువాగు–దెబ్బతోగు ద్వారా గుమ్మడవెల్లి ప్రాజెక్టుకు నీరు చేరే అవకాశం ఉందని, ఇందుకు సంబంధించిన భూ సేకరణ కొంతవరకు పూర్తై, కొంత పెండింగ్‌లో ఉందని పేర్కొంటూ భూ సేకరణను పూర్తి చేయాలని మంత్రులను కోరారు. మూకమామిడి ప్రాజెక్టు ద్వారా 7,675 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని, ఈ ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని నీటిపారుదల శాఖ మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ :జిల్లాలో వ్యవసాయ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా వ్యవసాయ శాఖ మంత్రి దిశానిర్దేశంలో పలు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, బయోచార్ తయారీ వంటి అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు. యువ రైతులు ఆధునిక సాంకేతికతతో వ్యవసాయంలోకి రావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ యాంత్రీకరణను సమర్థవంతంగా వినియోగించుకొని రైతులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకంటే ఎక్కువ ఆదాయం సంపాదించే అవకాశం ఉందన్నారు. సమీకృత వ్యవసాయాన్ని అవలంబించాలని, ములకలపల్లి మండలం మొరంపల్లి బంజర గ్రామంలో మహిళలు సమీకృత వ్యవసాయం ద్వారా అధిక లాభాలు సాధిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమానికి పీజేటీఎస్ ఏయూ, కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీలు జానయ్య, రాజిరెడ్డి, టీజీ ఆయిల్ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, వ్యవసాయశాఖ ప్రధాన కార్య దర్శి సురేంద్రమోహన్, వ్యవసాయశాఖ సంచాల కులు గోపి, ఉద్యానశాఖ సంచాలకులు, టీజీ ఆయి ల్ఫెడ్ ఎండీ ఎండీ శ్రీమతి యాస్మిన్బాషా హాజరు అయ్యారు. సమావేశంలో టీజీ ఆయిల్డ్ బోర్డు సభ్యుడు ఆలపాటి రామచంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.







## 25మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పేదలకు రూ.7,65,000 మేరకు లబ్ధి

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 (అక్షరం న్యూస్)కొత్తగూడెం: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేద మధ్యతరగతి ప్రజానీకాన్ని ఆదుకునేందుకు.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్)నుంచి చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ.7,65,000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో..కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవీ ప్రసన్న, తదితరులుతో కలిసి ఎంపీ రఘురాం రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరేలా, ఆరోగ్య భరోసా లభించేలా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ మొట్ట మొదటి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 195వ జయంతి వేడుకలు



కరీంనగర్/హుజురాబాద్/జనవరి 09/అక్షరం న్యూస్:

భారతదేశంలోని మొట్టమొదటి ముస్లిం మహిళ ప్రధానోపాధ్యాయులు ఫాతిమా షేక్ 195 వ జయంతి వేడుకలు కమిటీ చైర్మన్ కరాటే మాస్టర్ ఎస్.కె జలీల్ ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ సమ్మయ్య, ప్రజా సంఘాల నాయకులు ఈశ్వర్ రెడ్డి, రత్నం, సదానందం, రవీందర్, విష్ణు దాస్, గోపాలరావు, శ్రీనివాస్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఐదవ రోజు ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం



పెద్దపల్లి రూరల్ జనవరి 9 అక్షరం న్యూస్;

పెద్దపల్లి జిల్లాలోని రంగాపూర్ గ్రామంలో గాయత్రి కళాశాల ఎన్ఎస్–ఎస్ ఐదవరోజు శిబిరంలో భాగంగా ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ రంగారావు,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని రహదారులపై జరుగుతున్న ప్రమాదాలు అనేక కుటుంబాలను తీవ్ర విషాదం వైపు నెట్టుతున్నాయని నిర్లక్ష్యంతో వాహనాలు నడపడం వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని నేడు యువత చాలా మంది మద్యం తాగి మత్తు పదార్థాలు తీసుకొని వాహనాలు నడపడం, మితిమీరిన వేగం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వారి వల్ల 18 నుండి 45 సంవత్సరాలు ఉన్నవారు ప్రతి సంవత్సరం కొన్ని వేలాదిమంది క్షతగాత్రులు అవుతున్నారు. హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించడం వల్ల 60 మన ప్రాణాలు రక్షించుకోవచ్చు అని సూచించారు. మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయరాదని ముందు వచ్చే పెద్ద వాహనాలను ఓవర్టేక్ చేయరాదని జీబ్రా లైన్స్ గమనించి పాదాచారులను గమనిస్తూ జాగ్రత్తగా రోడ్లపై వాహనాలు నడపాలని సూచించారు. ఈ విషయాలు గ్రామంలో ఉన్న ప్రజలందరికీ తెలియజేయాలని సూచించారు. తర్వాత జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణలో ముఖ్య అతిథులు రంగారావు గారు మరియు మధుగారు మొక్కలు నాటి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చేత మొక్కలు నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం పీ. శారద ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం ఏ సమద్, ఉపాధ్యాయులు ఆమని, కుమార్, రాజ్ కుమార్ పాల్గొనడం జరిగింది.

# ఖమ్మం పట్టణంలో జనవరి 23,24,25 తేదీల్లో జరిగే 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

- వీణవంక మండల్ పి డి ఎస్ యూ అధ్యక్ష కార్యదర్శుల దుగ్యాల సందీప్, కేతిరి అరుణ్

కరీంనగర్/వీణవంక/జనవరి 09/అక్షరం న్యూస్:

వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్ యూ), వీణవంక మండల్ కమిటీ ఆధ్వర్యంలో 23వ తెలంగాణ రాష్ట్ర మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ వీణవంక మండల అధ్యక్ష కార్యదర్శులు దుగ్యాల సందీప్, కేతిరి అరుణ్ మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు నిర్వహించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, మెస్ కాస్మోటిక్ చార్జీలు సకాలంలో ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాలల్లో,



కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన పథకం బిల్లులు విడుదల చేయాలని అనేక పోరాటాలు చేసారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, కేజీబీవీ లలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పోరాడిందన్నారు. ఖమ్మంలో జరగనున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 23వ రాష్ట్ర మహాసభలలో గత పోరాటాలను సమీక్షించుకొని, భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. మహాసభలకు భారీగా విద్యార్థులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అక్షత్ , సాయి ,కార్తీక్ ,అరవింద్, చరణ్ ,మహేష్ అఖిల్ ,తరుణ్ పాల్గొన్నారు.

# పెండింగ్ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ**



రామగుండం, నీరుకుల్ల గోలివాడ సమక్క సారలమ్మ జాతర నిర్వహణ పై సమీక్షించిన అదనపు కలెక్టర్ పెద్దపల్లి, జనవరి - 09 అక్షరం న్యూస్,;జిల్లాలో సమ్మక్క సారలమ్మ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రామగుండం గోదావరి నది వద్ద, అంతర్గాం గోలివాడ , సుల్తానాబాద్ లోని నీరుకుల్ల వద్ద నిర్వహించే సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, మన జిల్లాలో గోదావరిఖని, గోలివాడ, నీరుకుల్ల ప్రాంతాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు 5 లక్షల పైగా భక్తులు రానున్న నేపద్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, జాతర నిర్వహణకు సంబంధించి జాతర కమిటీకు సంపూర్ణ సహకారం అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.జనవరి 28 నుంచి జనవరి 31 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని , అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునే ఈ జాతరను విజయ వంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. జాతర సందర్భంగా పారిశుద్యంనిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అవసర మైన మేర అదనపు పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జాతర నిర్వహించు ప్రదేశంలో తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని, శుభ్ర పర్చడానికి వ్యక్తులను నియమించాలని, ప్రతి రోజు చెత్తను శుభ్రపర్చుట, స్నానాలు ఆచరించ డానికి షవర్స్, క్ష్మలు దుస్తులు మార్చుకోవడానికి గదులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ దీపాలంకరణ సాయంత్రం నుండి ఉదయం వరకు నిరంతరాయంగా సాగేటట్లుగా చూడాలని అన్నారు.విద్యుత్ అంతరాయం కల్గకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, గోదావరి నదీ ప్రాంతంలో సేప్టి ఫెన్సింగ్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జాతర జరుగు 4 రోజులు వైద్య సిబ్బంది,108 వాహనం, మందులు అందుబాటులో ఉంచాలని, ఫైర్ ఇంజన్ 24 గంటల పాటు షిఫ్టు డ్యూటిలలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. జాతర జరుగు ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది కల్గకుండా చూడాలని,అవసరమైన చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పుణ్య స్నానాలు చేసే ప్రాఅంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ శాఖల సిబ్బందికి భోజన ఏర్పాటు, జాతర ప్రారంభానికి వి.ఐ.పి.ల ఆహ్వానం, పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు, నిర్వహణ వంటి పనులు నిర్వహించాలని, గోదావరిఖని ఆర్టిసి డిపో మేనేజరు జాతర జరుగు ప్రాంతాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా నడపాలని, జాతర పరిసరాల ప్రాంతాలలోని అనుమతి లేని మద్యం దుకాణాలు మూసివేయాలని, పోలీసు భద్రత ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతర నిర్వహణ అంశంలో ప్రతి ఒక్క శాఖ తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారుఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ , కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు కుమార స్వామి, జిల్లా అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, సింగరేణి, ఎన్టిపిసి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో వావిలాల ప్రథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




కరీంనగర్/జమ్మికుంట/జనవరి 9/అక్షరం న్యూస్:

కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి, విద్యా అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం రోజున జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమికఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వరుణ, మండల విద్యా శాఖాధికారిణి హేమలత ఆధ్వర్యంలో జమ్మికుంట గ్రామీణ, పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోనీ అన్ని హాస్టల్స్ వంట సిబ్బందికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంనకు వచ్చిన సిబ్బందికి అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం, ఓరల్ క్యాన్సర్, సర్వేయికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ మరియు సీజనల్ వ్యాధుల పై డాక్టర్ వరుణ అవగాహన కల్పించినారు. అనంతరం వంట సిబ్బందికి వైద్య పరీక్షలు 68మందికి నిర్వహించిఅవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. చేతుల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వంట సిబ్బందికి అవగాహన కల్పించనైనది. వంట గదిలో సామానుల నిల్వల గురించి అవగాహన కలిగి వుండాలని సిబ్బందికి సూచించనైనది. ఈ కార్యక్రమములో వైద్యాధికారిణులు డాక్టర్ వరుణ, డాక్టర్ చందన, డాక్టర్ మహోన్నత పటేల్, మండల విద్యా శాఖాధికారి హేమలత, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఏఎన్ఎం. రాధా, మంజుల ఆశా కార్యకర్తలు వంట సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హమాలీ సంక్షేమ బోర్డును ప్రకటించాలి

- సంక్షేమ బోర్డు సాధన కోసం కార్మికులంతా కలిసి రావాలి
- ఫిబ్రవరి 22న వరంగల్ లో టి హెచ్ డబ్ల్యు యూ రాష్ట్ర మహాసభలు
- తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా ప్రతినిధుల సమావేశం



పెద్దపల్లి టౌన్ జనవరి 09 అక్షరం న్యూస్

తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధుల సమావేశం కరీంనగర్ పట్టణంలోని ఫిలిం భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుంటి సామ్రాజ్యం, ఏ వెంకట్ రెడ్డి లో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీల భద్రత, భరోసా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హమాలీ సంక్షేమ బోర్డును ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలోని హమాలీ కార్మికుల సమస్యలు, బస్తా రేట్లు, పిఎఫ్ ఈఎస్ఐ, మిల్లర్ ప్రోక్యుమెంట్ ధరల విషయమై సుదీర్ఘంగా చర్చించారు.బస్తా రేట్ల పెంపుదల చాలా రోజులుగా పెండింగ్ లోనే ఉందని, జనవరి నెల చివర ఆఖరి వరకు బస్తా రేట్లు పెంచి ఇవ్వాలని, రేట్ల పెంపదలపై రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో యూనియన్ ప్రతినిధులు మెమోరాండం అందజేశారు.అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు డిప్యూట్ లేబర్ కమిషనర్ కోల ప్రసాద్ గారిని కలిసి హమాలీ కార్మికుల సమస్యలపై క్షుణ్ణంగా వివరించారు. ఉమ్మడి జిల్లాలోని రైస్ మిల్లులు, మార్కెట్ యార్డులు, ఎస్డబ్ల్యూసీ, ఏఎంసి, మొదలగు గోదాములలో హమాలీ కార్మికులకు కనీస సౌకర్యాలైన త్రాగునీరు విశ్రాంతి గదులు తదితర సౌకర్యాల కల్పనలు సరిగ్గా లేవని, కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించకుండానే బిల్లులు పాస్ చేసుకుంటున్నారని, కనీసం లేబర్ లైసెన్స్ పొందకుండానే ఆయా గోదాముల కాంట్రాక్టర్లు వందలాది మంది వలస కార్మికులతో పనులు చక్కబెట్టుకుంటున్నారని కార్మిక చట్టాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి చట్టాలు పాటించని ఆయా గోదాముల కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకునేలా చూడాలని లేబర్ కమిషనర్ గారిని కోరారు.సంక్షేమ బోర్డుకై హమాలీలు సంఘటితం కావాలి :ఫిబ్రవరి 22న వరంగల్ లో టి హెచ్ డబ్ల్యు యూ రాష్ట్ర మహాసభలు...... ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది మంది హమాలీ కార్మికులు పని భద్రత లేకుండా చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారని కార్మికుల సంక్షేమ బోర్డు కోసం హమాలీ కార్మికులందరూ సంఘటితం కావాలని హమాలీల సంక్షేమ బోర్డు సాధనే లక్ష్యంగా ఫిబ్రవరి 22న వరంగల్ పట్టణంలో వేలాది మంది హమాలి కార్మికులతో నిర్వహిస్తున్న తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర బాధ్యులు గుంటి సామ్రాజ్యం, ఏ వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు హమాలీలు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని హమాలీ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తున్నదని కార్మికులకు ఇచ్చిన మాటను హమాలీల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది హమాలీ కార్మికులు బరువులు బస్తాలు మోస్తూ భద్రత భరోసా లేకుండా దుర్భర జీవితాలు గడుపుతున్నారని హమాలీ కార్మికులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని పని చేసే చోట పని భద్రత లేదని అనారోగ్యానికి గురి అయితే అంతే సంగతులని హమాలీ కార్మికులను ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆయా గోడౌన్ల హెచ్ఎంటి కాంట్రాక్టర్లు యజమానులు హమాలీలను భయభ్రాంతులకు గురిచేస్తూ పనుల నుండి తొలగిస్తూ బీహార్, ఒరిస్సా, ఛత్తీస్గడ్ రా(ష్టాల వలస కార్మికులకు అరకుర వేతనాలు చెల్లిస్తూ పనులను చక్కబెట్టుకుంటున్నారని, వలస కార్మికుల రాకతో స్థానిక హమాలీలు ఉపాధిని కోల్పోతున్నారని, ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన హమాలీల బ్రతుకులు మాత్రం మారడం లేదని హమాలిల సంక్షేమ బోర్డు సాధనే లక్ష్యంగా ఉమ్మడి జిల్లాలోని హమాలీ కార్మికులందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు హమాలీ కార్మికులను సంఘటితం చేస్తూ ప్రతి జిల్లా నుండి పదివేలమంది హమాలీ కార్మికులు స్వచ్ఛందంగా తరలివచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా మహాసభలను విజయవంతం చేయాలని ఈ మహాసభల నిర్వహణకు ప్రతి ఒక్క హమాలీ కార్మికుడు బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లాల బాధ్యులు జంగా సంపత్ యాదవ్, మోహన్, కొమ్ము మధు, చిలువేరు శంకర్, కొంతం రాజేందర్, సురేందర్, మహేందర్, అంబటి శంకర్, అరుకుటి చంద్రయ్య, కరీంనగర్, పెద్దపల్లి, జమ్మికుంట, హుజురాబాద్, సిరిసిల్ల, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి హమాలీ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఇంకో పార్టీకి భవిష్యత్తు ఉండదు





- మధిర అభివృద్ధి చెందితేనే భవిష్యత్ తరాలకు మంచిది..
- మధిర నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలి అనుకునే వారినే గెలిపించుకోవాలి
- మధిర మున్సిపల్ కీలక నాయకుల ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**.ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 (అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఈ దేశంలో ఇంకో పార్టీ పుట్టేదే కాదు, మరో పార్టీకి భవిష్యత్తు ఉండేది కాదు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి లో కాంగ్రెస్ కీలక నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఇతర పార్టీలు రెండు మూడు దశాబ్దాల క్రితం చేసిన ఐదు లక్షల పనిని మైకు దొరికిన ప్రతిసారి చెప్పుకుంటూ పోతారు, కానీ కాంగ్రెస్ శ్రేణులు ప్రచారంలో వెనుకంజలో ఉండటం మూలంగా ఇబ్బంది ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మధిర నగరానికి వచ్చిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రతి నాయకుడు రోజు పదిమందికి వివరిస్తే చాలని సూచించారు. మధిర పట్టణం అభివృద్ధి చెందాలి క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంటేనే భవిష్యత్తు తరాలు బాగుపడతాయని ఆలోచించే వ్యక్తులను గెలిపించుకోవాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. మధిర పట్టణానికి కాంగ్రెస్ చేయని పని అంటూ లేదు అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్తు, చెరువులను టూరిజం పార్కులుగా తీర్చిదిద్దడం, డిగ్రీ, ఇంటర్, హై స్కూల్ విద్యాసంస్థలకు సొంత భవనాలు, అగ్రికల్చర్ పాలిటెక్నిక్, జనరల్ పాలిటెక్నిక్, ఐటిఐ ని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా మార్చడం, బస్టాండ్, ట్రెజరీ, బ్యాంకులను తీసుకురావడం వంటి గొప్ప పనులు చేసాం ఇవి మున్సిపాలిటీలోని ఓటర్లకు వివరించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక మంచి ఇల్లు కట్టాలి అనుకున్నప్పుడు మొదట సిమెంటు, కంకర, ఇటుకలు ఎక్కడపడితే అక్కడ ఉంటాయి చిందరవందరగా కనిపిస్తుంది కానీ ఇల్లు పూర్తయిన తర్వాత అందంగా కనిపిస్తుంది అదే తరహాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి అది పూర్తయితే నగరం సుందరంగా మారుతుందని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన చోట మట్టిని పూడ్చాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర నగరం మొత్తంగా కొత్త సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా టాయిలెట్లలోని మురుగునీరు బయటకు వెళ్తుంది, సీనరేజి ట్రీట్మెంట్ ప్లాంట్లలో ఆ మురుగునీటిని శుద్ధి చేసి బయటకు విడుదల చేస్తారు, వర్షం నీటిని ఏట్లోకి మళ్లించేందుకు ప్రత్యేకంగా డ్రైనేజీ వ్యవస్థ ఉంటుందని వివరించారు. మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధి పనులు చేసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు అభివృద్ధి పనులు జరిగితేనే మధిర పట్టణం అభివృద్ధి చెందుతుంది తద్వారా భవిష్యత్తు తరాలకు మంచి జరుగుతుందని వివరించారు.

## మాట్టా ఆరోగ్యమ్మ వర్ధంతికి ఘన నివాళి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 తల్లాడ (అక్షరం న్యూస్)

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాతృమూర్తి మట్టా ఆరోగ్యమ్మ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి పట్టణంలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ విజయకుమార్ స్వగృహం నందు మట్టా ఆరోగ్యమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తో కలిసి మట్టా ఆరోగ్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ , తల్లాడ మండలం మల్లవరం గ్రామపంచాయతీ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, కుప్పల నరసరావు, కటికి ప్రసాద్ (కె.పి) గుజ్జర్లపూడి చింటూ తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ ను బెదిరించిన కా నాయకులు

- 3 లక్షలు ఇస్తే ఓకే.. లేదు అంటే...? కా నాయకులు
- ప్రతి వ్యక్తి అడిగిన రికార్డర్ తన దగ్గర ఉందన్న కాంట్రాక్టర్



రామగిరి, (పెద్దపల్లి జిల్లా) జనవరి 09 అక్షరం న్యూస్) ఆర్జీ-3 ఏరియా లోని సెంటినరీ కాలనీ ఎస్ అండ్ పిసి కార్యాలయం ముందు ఒకానొక సెక్యూరిటీ కాంట్రాక్టర్ ను కా నాయకులు బెదిరిస్తున్నరంటు వారి యొక్క ప్రతి సమాచారం తన దగ్గర వుందని తనని బెదిరిస్తే అందరి చిట్టా విప్పుత అని ప్రెస్ వాళ్ళ ముందు సెక్యూరిటీ కాంట్రాక్టర్ అన్నారు. తనను 3 లక్షల రూపాయలు ఇవ్వాలని అడగగా ఇవ్వను అని సదరు కాంట్రాక్టర్ చెప్పగా తన ఏరియా లోని వారిని కాకుండా వేరే వారిని తిసుకున్నవని బెదిరింపులకు గురి చేస్తున్నారని. వారు చెప్పిన వాళ్ళని ఇది వరకే పెట్టుకోన్నాక కూడా డబ్బులు అడుగుతున్నారని, మీరు నన్ను ఇలానే బెదిరింపులకు గురిచేస్తే ఎక్కడివరకు ఐన వెళ్ళడానికి సిద్దంగా వున్నాని తెలిపారు. గురువారం ఎస్ అండ్ పిసి ఆఫీస్ నందు కా నాయకులు సదరు కాంట్రాక్టర్ పై ఇచ్చిన ఫిర్యాదుకు తను బదులు తెలిపానని. తను ఎలాంటి పొరపాటు చేయలేదని తెలిపారు.

## రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి

- విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు..
- -హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు



కరీంనగర్/హుజురాబాద్/జనవరి 9/అక్షరం న్యూస్:

రోడ్డుభద్రతా నియమాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. రోడ్డుభద్రతా మాసోత్సవాల సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్ ఆవరణలో విద్యార్థులకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుభద్రతా నిబంధనలను ఆచరణలో పెడితే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు మాట్లాడుతూ...రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమంజాతీయ రోడ్డు భద్రతా మాసంలో పాదచారుల భద్రత కోసం, జెబ్రా క్రాసింగ్‌లను గుర్తించి, వాటిని ఉపయోగించాలని ప్రచారం చేయాలి.పాదచారుల బోర్డులు ఏర్పాటు చేసి, “ఆగి, చూసి, ఎడమ, కుడి, ఎడమ” వంటి నియమాలు పాటించాలి; ఫుట్‌పాత్‌లు వాడాలి.సెల్ ఫోన్ వాడకం, హడావిడిని తగ్గించి, రాత్రిపూట లైట్ వాడాలి; డ్రైవర్లు పాదచారులను గౌరవించాలి. ప్రమాదాలు తగ్గించి, సురక్షతమైన రోడ్లను నిర్మించడంలో కీలకమని అవగాహన పాదచారుల కోసం అవగాహన కార్యక్రమాలు జెబ్రా క్రాసింగ్‌ల వినియోగం ఎల్లప్పుడూ జెబ్రా క్రాసింగ్‌లు లేదా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఉపయోగించాలి లేకపోతే వాహనాలు లేనప్పుడు మాత్రమే రోడ్డు దాటాలి.“ఆగి, చూసి, ఎడమ, కుడి, ఎడమ” సూత్రం: రోడ్డు దాటే ముందు ఎప్పుడూ ఎడమ, కుడి, మళ్ళీ ఎడమ వైపు చూసి, వాహనాలతో కంటి సంబంధం ఏర్పరచుకొని దాటాలి.ఫుట్‌పాత్‌ల ప్రాముఖ్యత ఫుట్‌పాత్‌లు ఉన్నచోట వాటిని వాడాలి. ఫుట్‌పాత్‌లు లేకపోతే రోడ్డుకు కుడివైపున నడవాలి.అవధానంతో ఉండటం: సెల్ ఫోన్ వాడటం, హడావిడిగా పరుగెత్తడం వంటివి చేయకూడదు.రాత్రివేళ జాగ్రత్తలు రాత్రిపూట లేదా తక్కువ వెలుతురు ఉన్న చోట లైట్ లేదా లేత రంగు దుస్తులు ధరించాలి.పిల్లలకు శిక్షణ 12 సంవత్సరాల లోపు పిల్లలకు పెద్దలు సహాయం చేయాలి, ట్రాఫిక్ నియమాలపై వారికి చిన్నతనం నుంచే అవగాహన కల్పించాలి. డ్రైవర్ల కోసం అవగాహన జెబ్రా క్రాసింగ్‌లను గౌరవించండి జెబ్రా క్రాసింగ్‌ల వద్ద వేగాన్ని తగ్గించి, పాదచారులకు దారి ఇవ్వాలి.అవగాహన కల్పించడం డ్రైవర్లు మద్యం సేవించి నడపడం, టెక్స్టింగ్ చేయడం వంటివి చేయకూడదని అవగాహన కల్పించాలి. బోర్డుల ఏర్పాటు: జెబ్రా క్రాసింగ్‌లను స్పష్టంగా గుర్తించాలి. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండెంట్ కోటేశ్వర్లు, రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ సురేష్ , విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇప్పుడు ప్రపంచ క్రికెట్ దృష్టి వైభవ్ సూర్యవంశీ వైపు

టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు ప్రపంచ క్రికెట్ దృష్టిని తనవైపు తిప్పుకు న్నాడు. జింబాబ్వే వేదికగా జరగనున్న అండర్-19 వరల్డ్ కప్ 2026 కోసం భారత జట్టు ఇప్పటికే అక్కడికి చేరుకుంది. జనవరి 15న అమెరికాతో జరిగే మ్యాచ్‌తో భారత్ తన వేటను ప్రారంభించనుంది. అయితే ఈ టోర్నీలో వైభవ్ ఒక భారీ లక్ష్యాన్ని తన కళ్లముందు ఉంచుకున్నాడు. అదే మిషన్ 607. ఈ సంఖ్య వెనుక ఉన్న అసలు రహస్యం ఏంటో తెలిస్తే మీరు షాక్ అవుతారు.అండర్-19 వరల్డ్ కప్ చరిత్రలో ఇప్పటివరకు అత్యధిక పరుగులు చేసిన రికార్డు ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఆయిన్ మోర్గాన్ పేరిట ఉంది. మోర్గాన్ 2004 మరియు 2006లో ఐర్లాండ్ తరపున ఆడి మొత్తం 606 పరుగులు చేశాడు. అయితే వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు ఆ రికార్డును అధిగమించి 607 పరుగులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు.

# సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం





- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- తెలంగాణకు రావలసిన ప్రతి నీటి బొట్టును కాపాడుకుంటాం..
- డిస్ట్రిబ్యూటరీ కెనాళ్లు పూర్తిచేస్తే ఈ ఏడాదిలోనే కొన్ని నియోజకవర్గాలకు సాగునీరు ..
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 (అక్షరం న్యూస్)

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి గోదావరి, కృష్ణ నదుల నుంచి రావలసిన ప్రతి నీటి బొట్టును కాపాడుకుంటామని ఆయన అన్నారు.శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం గండుగులపల్లి గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించిన నాలుగవ పంప్ హౌస్ పనుల పురోగతిని, అలాగే మొత్తం ప్రాజెక్టు పనుల స్థితిగతులపై భారీ నీటిపారుదల శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి మంత్రులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, ఆర్థిక వివరాలను మంత్రులకు వివరించారు.అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పురోగతిపై స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించామని తెలిపారు. గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి మొత్తం 968 టీఎంసీల నీటి వాటా కేటాయించబడిందని, నీటి లభ్యత 75 శాతం దాటిన తర్వాత సీతారామ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు లభించాయని చెప్పారు. తాగునీటి అవసరాలను కూడా ప్రత్యేకంగా లెక్కగట్టి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు.గత ప్రభుత్వ హయాంలో పూర్తయ్యే అవకాశమున్న సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి కొత్త ప్రాజెక్టులు ప్రారంభించడం వల్ల రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.19,324 కోట్ల వ్యయంతో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడానికి చర్యలు చేపట్టిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 6 లక్షల 74 వేల ఎకరాల ఆయకట్టుకు గోదావరి జలాలు అందించనున్నట్లు తెలిపారు.భూసేకరణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని వచ్చే ఆరు నెలల్లో భూసేకరణ కోసం రూ.5,000 కోట్ల నిధులను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. భూసేకరణ పూర్తయిన వెంటనే రైతులకు ఎలాంటి ఆలస్యం లేకుండా పరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మార్గదర్శ కత్వంలో గోదావరి, కృష్ణ నదులపై తెలంగాణకు రావలసిన నీటి వాటా పరిరక్షణ కోసం అన్ని స్థాయిల్లో సమర్థవంతమైన పోరాటం కొనసాగుతోందన్నారు. కృష్ణ వాటర్ ట్రిబ్యునల్, కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు సహా అన్ని వేదికలపై తెలంగాణకు రావలసిన ఒక్క చుక్క నీటినీ వదులుకోబోమని స్పష్టం చేశారు.అదేవిధంగా పోలవరం--నల్లమల్ల సాగర్ ప్రాజెక్టు విషయంలో తెలంగాణకు నష్టం కలిగించే ఏ అంశాన్నీ అంగీకరించబోమని, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి, సంబంధిత బోర్డులకు, సుప్రీంకోర్టుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరాలను తెలియజేశామని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రజలకు న్యాయం జరిగే వరకు, రాష్ట్రానికి రావలసిన ప్రతి నీటి బొట్టును కాపాడుకునే వరకు ప్రభుత్వం నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మొదటి ప్రాధాన్యంగా పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలకు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కెనాళ్ల పనులు పూర్తిచేస్తే, ఈ ఏడాదిలోనే కొన్ని ప్రాంతాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరిన విధంగా డిస్ట్రిబ్యూటరీ కెనాళ్ల నిర్మాణానికి సుమారు రూ.4,000 కోట్ల రివైజ్డ్ అంచనాలకు అనుమతి లభించడంతో, టెండర్లు, బిల్లుల ప్రక్రియలు వేగంగా సాగుతున్నాయని చెప్పారు.గతంలో కేవలం మెయిన్ కెనాల్‌కే అనుమతులు ఉండటంతో డిస్ట్రిబ్యూటరీ కెనాళ్లు ప్రాజెక్టులో భాగంగా లేవని గుర్తు చేశారు. మంత్రుల స్థాయిలో నిరంతర ఒత్తిడి తీసుకురావడం వల్ల మొదటి మూడు పంప్ హౌసులు ప్రారంభానికి రావడంతో పాటు, 18 లింక్ కెనాళ్లు, రాజీవ్ కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకు నీళ్లు అందించే స్థాయికి పనులు చేరుకున్నాయని తెలిపారు. దీని ద్వారా ఇప్పటికే కొంత స్థిరీకరణ సాగునీరు అందించే అవకాశం ఏర్పడిందన్నారు.ఈ ఏడాది జూన్--జూలై నాటికి సత్తుపల్లి ట్రంక్ పనులు పూర్తిచేసి సత్తుపల్లి మండలాలకు నీళ్లు అందించాలన్న లక్ష్యంతో అధికారులు పనిచేయాలని సూచించారు. వచ్చే ఏడాదికి సంబంధించి నాలుగవ పంప్ హౌస్‌తో పాటు డిస్ట్రిబ్యూటరీ కెనాళ్లను కూడా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలో సత్తుపల్లి ట్రంక్, నాలుగవ పంప్ హౌస్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌ను కోరారు.

అదేవిధంగా జూలూరుపాడు పనులు పూర్తిచేసి పాలేరు నియోజకవర్గానికి లింక్ కెనాల్ ద్వారా నీళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని, ఎన్టీఆర్ కెనాల్ లింక్ కెనాల్ పనులు పూర్తైతే సత్తుపల్లి నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుందని తెలిపారు. ప్రాజెక్టు పనుల సందర్భంగా రైతులకు ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే మంత్రులు, జిల్లా కలెక్టర్‌తో సమన్వయం చేసుకుని భూసేకరణ సమస్యలు లేకుండా పరిష్కరించాలని శాసనసభ్యులను కోరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, శాసనసభ్యులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఆలస్యం లేకుండా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.అనేక పని ఒత్తిళ్లు ఉన్నప్పటికీ సీతారామ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఈ సమీక్ష సమావేశానికి హాజరైన భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసనసభ్యుల తరపున, జిల్లా ప్రజల తరపున, రైతాంగం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్‌తో పాటు భారీ నీటిపారుదల శాఖ, వ్యవసాయ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





## జర్నలిస్టును దూషించిన కాంగ్రెస్ నేతపై చర్యలు తీసుకోవాలి బిఆర్ఎస్ నాయకుల డిమాండ్



మంచిర్యాల జిల్లా / బెల్లంపల్లి /జనవరి 9 /అక్షరం న్యూస్ -

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుపై కాంగ్రెస్ నేత కార్కూరి రామచందర్ దూషణలకు దిగడం అమానుషమని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నూనేటి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ మాట్లాడుతూ.. వాస్తవాలు ప్రజలకు తెలియజేసే క్రమంలో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేయడం, వారి కుటుంబ సభ్యులను సైతం దూషించడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి మొదలుకొని కార్యకర్తల వరకు వాస్తవాలు మాట్లాడే ప్రజలపై, జర్నలిస్టులపై దాడులకు దిగుతున్నారని, రామచందర్ వైఖరి పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఉందని వారు ఆరోపించారు. ఎన్టీవీ రిపోర్టర్ రమేష్‌ను దుర్భాషలాడిన రామచందర్ వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏదైనా వార్తలో తప్పిదాలు ఉంటే వివరణ ఇవ్వాలి లేదా చర్చించాలి కానీ, ఇలా ఇష్టం వచ్చినట్లు దూషించడం గర్హనీయమని, రమేష్‌కు న్యాయం జరిగే వరకు జర్నలిస్టుల పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ స్టీరింగ్ కమిటీ నాయకుడు ఎరుకల సుందర్రావు, టిబిజికెఎస్ సెంట్రల్ కమిటీ నాయకులు దాసరి శ్రీనివాస్, బడికల రమేష్, మైనార్టీ నాయకులు ఎస్.డి వాజీద్, ఉస్మాన్ భాయ్, యూత్ నాయకులు లడ్డు, ఆకుల సాయి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

# కొత్తగూడెం నియోజకవర్గంలో సంక్షేమ సంబురం





- రూ.22.20కోట్ల సంక్షమ పథకాల చెక్కులు అందించిన కూనంనేని .
- అభివృద్ధి,సంక్షమానికి సమప్రాధాన్యతనిస్తున్నాం.
- పేదలఆర్థికభారాన్నిమోయడం అభినందనీయం.
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 9 / అక్షరం న్యూస్ -: : పేదవర్గాలకు మునుపెన్నడూ లేనివిధంగా పెద్దమొత్తంలో సంక్షేమ పథకా డబ్బులు మంజూరు కావడంతో కొత్తగూడెం నియోజకవరంలో సంక్షమ సంబురం నెలకొంది. కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్ పథకంలో 201మంది లబ్దిదారులకు మంజూరైన రూ .2.12కోట్ల విలువైన చెక్కులు, అదేవిధంగా చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ పథకంలో 50 మందికి మంజూరైన రూ.20.70లక్షల విలువైన చెక్కులను కొత్తగూడెం క్లబ్బులు జరిగిన కార్యక్రమంలో శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు, ప్రజాసంక్షమ పథకాలకు సమప్రాధాన్యతని స్తుంన్నామని, పార్టీలకతీతంగా ప్రతిపేదకుటుంబానికి సంక్షమపథకాలు, అభివృద్ధిఫలాలు అందిస్తున్నామన్నారు. పేదకుటుంబాల ఆర్థికాభిరాన్ని తీర్చేందుకు ప్రభుత్వం సంక్షమపథకాలు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలుచేయడం అభినందనీయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షమపథకాలు చేరవేయడమే తన బాధ్యతని, ముఖ్యంగా ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మ పథకం ఆర్థిక భరోసానిస్తుండగా, ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హమాలను పూర్తిస్థాయిలో అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవడం ద్వారా ప్రభుత్వంపై ప్రజలకు పూర్తినమ్మకాన్ని కలిగించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, డిప్యూటీ కలెక్టర్ పాసెం కృష్ణ, తహసీల్దార్లు వనం కృష్ణ ప్రసాద్, తహసీల్దార్ దారా ప్రసాద్, సర్పంచులు, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.







# వైరాలోనే ఆర్టీవో కార్యాలయాన్ని కొనసాగించాలి





**ఆర్టీవో కార్యాలయం వద్ద సిపిఎం(ఎం) నిరసన ..**

- బోనకల్‌కు మార్చితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం..
- సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం హెచ్చరిక...
- అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి దినేష్ కు వినతి..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 9 వైరా (అక్షరం న్యూస్) వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాలకు విశేషంగా సేవలు అందిస్తున్న వైరా ఆర్టీవో కార్యాలయాన్ని వైరా నియోజకవర్గ కేంద్రంలోనే కొనసాగించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. వైరా ఆర్టీవో బోనకల్ కు మార్చితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం ఆర్టీవో కార్యాలయాన్ని బోనకల్ కు తరలించడాన్ని వ్యతిరేకిస్తూ ఆర్టీవో కార్యాలయం వద్ద సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి.దినేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భుక్యా వీరభద్రం మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా వైరా కేంద్రంగా ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా సేవలందిస్తున్న రవాణా శాఖ కార్యాలయాన్ని వైరా నుంచి మధిర నియోజకవర్గం బోనకల్‌కు మార్చాలనే ప్రభుత్వ ఆలోచనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వైరాలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగా కార్యాలయాన్ని బోనకల్ కు తరలించడాన్ని సిపిఐ(ఎం) పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. నిర్ణయం వల్ల వైరా, కొణిజర్ల, తల్లాడ, ఎన్కూరు మండలాల ప్రజలకు రవాణా సేవలు అందనంత దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బోనకల్ మండల కేంద్రంలో ఆర్టీవో కార్యాలయం ప్రారంభించేందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఆదేశాల మేరకు గురువారం బోనకల్ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం వెనుక ఉన్న స్థలాన్ని వైరా ఎంవిఐ వరప్రసాద్, తహసిల్దార్ రమాదేవి, యుడిసి ఉపేందర్ పరిశీలించారని తెలిపారు. బోనకల్ కు కొత్త ఆర్టీవో కార్యాలయం మంజూరు చేయాలని సూచించారు. వైరాలో ఉన్న రవాణా శాఖ కార్యాలయాన్ని వైరాలోనే కొనసాగించాలని కోరారు. బోనకల్ కు మార్చడం వల్ల వేలాది మంది ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా తీసుకుంటున్న నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేదంటే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి, నాయకులు గుడిమెట్ల రజిత, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, మందడపు రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు, మాడపాటి రామారావు,యనమద్ది రామకృష్ణ, అమరనేని కృష్ణ, పానుగంటి రాంబాబు, మాడపాటి వెంకటేశ్వరరావు, మాడపాటి సుజాత, చావా కళావతి తదితరులు పాల్గొన్నారు



## పంజాబ్ పై విరుచుకుపడ్డ శ్రేయస్ అయ్యర్

టీమిండియా స్టార్ బ్యాటర్, ముంబై కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మైదానంలో పంజా విసిరాడు. గాయం నుంచి కోలుకున్న తర్వాత విజయ్ హజారే ట్రోఫీ బరిలోకి దిగిన అయ్యర్.. పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో తనదైన శైలిలో ప్రత్యర్థి బౌలర్లకు సమాధానం ఇచ్చాడు. ముఖ్యంగా తలకు బంతి తగిలిన మరుసటి బంతికే కళ్లు చెదిరే సిక్సర్ బాది, తనలో పౌరుషం తగ్గలేదని నిరూపించుకున్నాడు. శ్రేయస్ అయ్యర్ గత కొంతకాలంగా ప్లీన్ లాసరేషన్ గాయంతో ఇబ్బంది పడ్డాడు. చికిత్స తర్వాత పూర్తిగా కోలుకుని విజయ్ హజారే ట్రోఫీలో ముంబై జట్టు సారథిగా బరిలోకి దిగాడు. పంజాబ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో ముంబై ఓడిపోయినప్పటికీ, అయ్యర్ ఆడిన 34 బంతుల్లో 45 పరుగుల ఇన్నింగ్స్ హైలైట్‌గా నిలిచింది. పాత అయ్యర్ మళ్ళీ ఫామ్‌లోకి వచ్చాడని అతని బ్యాటింగ్ చూస్తుంటే అర్థమైంది. ఈ మ్యాచ్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన జరిగింది. శ్రేయస్ అయ్యర్‌కు షార్ట్ పిచ్ బంతులు అంటే బలహీనత అని ఒక పేరుంది. దీనిని ఆసరాగా చేసుకుని పంజాబ్ బౌలర్ ఒక వేగవంతమైన బౌన్సర్ వేశాడు. ఆ బంతి నేరుగా వెళ్లి అయ్యర్ హెల్మెట్‌కు బలంగా తగిలింది. వెంటనే మెడికల్ స్టాఫ్ మైదానంలోకి వచ్చి కన్కషన్ చెకప్ చేశారు. అయ్యర్ కాసేపు ఇబ్బంది పడ్డాడు. కానీ, తర్వాతి బంతికే బౌలర్ మళ్ళీ బౌన్సర్ వేయగా.. అయ్యర్ ఏమాత్రం తడబడకుండా కళ్లు చెదిరే పుల్ షాట్?తో బంతిని స్టాండ్స్ లోకి పంపాడు. తర్వాతి బంతికే సిక్సర్ కొట్టిన విధానం చూస్తుంటే, తనపై ఉన్న విమర్శలకు అయ్యర్ తన బ్యాట్ తోనే సమాధానం చెప్పినట్లు అనిపించింది. షార్ట్ పిచ్ బౌలింగ్ అంటే తనకు భయం లేదని, తనను రెచ్చగొడితే ఫలితం ఇలాగే ఉంటుందని అయ్యర్ నిరూపించాడు.

## చైనా మాంజా దారంతో బాలుడికి తీవ్ర గాయం



జగిత్యాల్ జిల్లా / మెట్ పల్లి, డిసెంబర్ 9 / అక్షరం న్యూస్ -: మండలం లోని దుబ్బవాడ గ్రామంలో చైనా మాంజా దారంతో ఎగిరే పతంగి కారణంగా ఓ చిన్నారికి తీవ్ర గాయమైన ఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. దుబ్బవాడ-- మెట్పల్లికి చెందిన జెట్టి లింగం (58), పెద్ద భూమయ్య కుమారుడు, మున్నూరు కాపు, వారి మనుమడు ఒడ్డేపు శ్రియాన్ (శ్రీకాంత్ కుమారుడు) ఇంటి ముందు పిల్లలతో కలిసి ఆడుకుంటుండగా ప్రమాదం జరిగింది.సాయంత్రం సుమారు ఆరు గంటల సమయంలో తెగిపోయిన పతంగి చైనా మాంజా దారం శ్రియాన్ మెడకు చుట్టుకోవడంతో మెడ భాగంలో తీవ్ర రక్తస్రావ గాయం ఏర్పడింది. కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి బాలుడిని చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.ఈ ఘటనపై బాధిత బాలుడి తాత జెట్టి లింగం మెట్పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చైనా మాంజా దారం కలిగిన పతంగులను విక్రయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న షేక్ సిద్ధికి హుస్సేన్ (38), సుజా హుస్సేన్ కుమారుడు, సుల్తానపుర, మెట్పల్లి నివాసిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.చైనా మాంజా దారంతో పతంగులు ప్రాణాంతకంగా మారుతున్న నేపథ్యంలో, ఇటువంటి దారాల విక్రయంపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## వేంపేట్ గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు: విద్యుత్ శాఖ అధికారుల హామీ



జగిత్యాల్ జిల్లా / మెట్ పల్లి, / జనవరి 9 / అక్షరం న్యూస్ - : డివిజన్ పరిధిలో గ్రామంలో గత కొంతకాలంగా వేధిస్తున్న లో-వోల్టేజ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని విద్యుత్ శాఖ అధికారులు హామీ ఇచ్చారు. శుక్రవారం (లేదా సంబంధిత రోజు) వేంపేట్ గ్రామాన్ని విద్యుత్ శాఖ ఏడిఈ పిప్పోజీ రవి, ఏఈ బండారి రమేష్ సందర్శించారు.?గ్రామంలో లో-వోల్టేజీ కారణంగా గృహ వినియోగదారులు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ.. గ్రామానికి ఇప్పటికే రెండు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరయ్యాయని వెల్లడించారు. అయితే, వీటికి 11 కేవీ లైన్లను అనుసంధానించడంలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సమస్యలను అధిగమించి, సాధ్యమైనంత త్వరగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులోకి తెచ్చి వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తామని వారు భరోసా ఇచ్చారు.?అధికారులకు ఘన సన్మానం?గ్రామ పాలకవర్గం ఏర్పడిన తర్వాత మొదటిసారి గ్రామానికి వచ్చిన అధికారులను సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, కార్యదర్శి పాకాల రాజు శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామ అభివృద్ధికి, ప్రజల ఇబ్బందుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవను ఈ సందర్భంగా వారు అభినందించారు.?ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైన్మెన్ ప్రవీణ్, వార్డు సభ్యులు చంద్రాచారి, దశకంఠ రాజు, జెల్ల శ్రీనివాస్, నలిమెల అంజిరెడ్డి, పందిరి లత, మారంపెల్లి లత, మగ్గిడి శైలజ, పెంటపర్తి సోని తదితరులు పాల్గొన్నారు.

## సాటాపూర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



బోధన్ : బోధన్ మండలంలోని సాటాపూర్ ఎంపీయూపీఎస్‌లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పండగ వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల ముగ్గులతో తమ ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. గాలిపటాలు ఎగురవేశారు. భోగి మంటను కాల్చారు. విద్యార్థులు సాంస్కృతిక దుస్తుల్లో వచ్చి నృత్యాలు చేశారు. రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత, సంప్రదాయాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ప్రకృతితో ముడిపడి ఉన్న మన పండుగలు, ఆచారాలు భవిష్యత్ తరాలకు తెలియాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జక్క రవి, ఉపాధ్యాయులు పురుషోత్తం, శ్రీనివాస్ రెడ్డి, పద్మలత, జ్యోతి, సంధ్యశ్రీ, విజయలక్ష్మి, గంగారాం, శ్రీకర్, డి. గంగారాం ట్రైనీ టీచర్లు ప్రవళిక, అశ్విత పాల్గొన్నారు.

